తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
ఆదివారం
2 నవంబర్ 2025
పేజీలు : 08





## వేగవంతంగా బురద తొలగింపు పనులు చేపట్టండి

- హన్మకొండ పరిధిలోని పలు వరద ముంపు ప్రాంతాల్లో పర్యటన

**వరంగల్ ఎంజీఎం, నవంబర్ 1(జనంసాక్షి):** వేగవంతం గా బురద తొలగింపు పనులు చేపట్టాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు.శనివారం హన్మకొండ పరిధి లోని వాజ్ పేయి కాలనీ, టీవీ టవర్ కాలనీ ప్రగతి నగర్ వివేక్ నగర్ అమరావతి నగర్ సమ్మయ్య నగర్ వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించి పునరుద్ధరణ పనులు చేపట్టడానికి అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వరద ప్రభావం వల్ల దెబ్బతిన్న ఇళ్ల తోపాటు ఏర్పడ్డ నష్టాన్ని అంచనా వేయాలని యంత్రాలతో పాటు పెద్ద సంఖ్యలో సిబ్బంది వినియోగించి ఏర్పడ్డ చెత్త తో పాటు బురదను వేగవంతంగా తొలగించాలని లేకుంటే వ్యాధుల సంక్రమణ జరుగుతుందని కమిషనర్ అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా పలు కాలనీల్లో సరఫరా అవుతున్న తాగునీటిని పరిశీలించి కలిషితం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి , ఈఈ రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పౌరుడికి న్యాయం అందించడమే లక్ష్యం

- తెలంగాణ రాష్ట్ర హైకోర్ట్ చీఫ్ జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్
- కోర్టు భవనానికి వర్చువల్‌గా శంకుస్థాపన





**ములుగు ప్రతినిధి, నవంబర్ 01(జనంసాక్షి) :** రాజ్యాంగంలోని 21 వ అధికరణం ప్రకారం ప్రతి పౌరుడికి న్యాయం అందించడమే లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర హైకోర్ట్ చీఫ్ జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ అన్నారు. ములుగు జిల్లా లో నిర్మించ తలపెట్టిన 2 కోర్ట్ భవనానికి శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వర్చువల్ గా వారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాన్ని ఉద్దేశించి చీఫ్ జస్టిస్ ప్రసంగించారు. పౌరిడి ప్రాథమిక హక్కుల పరిరక్షణే ధ్యేయం కావాలని వారు పేర్కొన్నారు. వ్యవస్థలోని అన్ని వర్గాల సహకారం, వనరుల లభ్యత న్యాయ వ్యవస్తకు ఉందని వారు తెలిపారు. గట్టమ్మ దగ్గర కోర్టు భవన నిర్మాణ భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా తెలంగాణ హై కోర్ట్ జస్టిస్ ఈవి వేణుగోపాల్, జస్టిస్ ఎన్ రాజేశ్వర్ రావు హాజరైయారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్వీ పి సూర్య చంద్ర కళా అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ లు హై కోర్ట్ న్యాయమూర్తులకు స్వాగతం పలికారు. సర్వమత ప్రార్థనలు నిర్వహించిన అనంతరం పునాది రాయి వేసి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. జస్టిస్ ఈవి వేణుగోపాల్ మాట్లాడుతూ జిల్లాకు న్యాయస్థాన భవన సముదాయం మంజూరు కావడం ఆనందిచదగిన విషయం అన్నారు. కొత్త కోర్టు ఏర్పాటు అనేది సిబ్బందికి, న్యాయవాదులకు మరియు కక్షిదారులకు ఎంతో ఉపయోగకరం అన్నారు. చారిత్రక నేపథ్యం వున్న ములుగు జిల్లాలో కోర్టు ఏర్పాటుతో నేరాలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉంటుందని జస్టిస్ తెలిపారు. జస్టిస్ ఎన్ రాజేశ్వర్ రావు మాట్లాడుతూ కోర్టు భవనాలు న్యాయ దేవాలయాలు అన్నారు. కేసుల్లోని ఇరువర్గాలకు న్యాయం జరిగే విధంగా న్యాయవ్యవస్థ మిగతా 9లో..

# రైస్ మిల్లులో జరిగిన కుంభకోణంపై జిల్లాలో సర్వత్రా చర్చ

- నిబంధనల మేరకు రైస్ మిల్లు ఉందా?
- ఓసి ఎఫెక్ట్ స్థలానికి సమీపంలో రైస్ మిల్లు నిర్మాణం
- అవినీతి అక్రమాలపై స్పందించిన నూతన సివిల్ సప్లై కమిషనర్
- ఆయన ఆదేశాలతోనే రైస్ మిల్లు అక్రమ బాగోతం బట్టబయలు
- ఆ రైస్ మిల్లుకు రోడ్డు సౌకర్యం కల్పించిన సింగరేణి అధికారులు
- రైస్ మిల్లు యజమాని శ్రీనివాస్, రేషన్ డీలర్ రద్దు చేసిన అధికారులు



**మంచిర్యాల ప్రతినిధి, నవంబర్ 1 (జనంసాక్షి) :** నిజమైన రైతులు తమ ధాన్యాన్ని అమ్ముకోవడానికి అధికారులు ఎన్నో నిబంధనలు పెట్టి ఇబ్బందులు గురిచేస్తారు. ధాన్యం అమ్ముకునే క్రమంలో పట్టాదారు పాస్ బుక్ లో ఉన్న పేరుకు, ఆధార్ కార్డులో ఉన్న పేరుకు చిన్న వ్యత్యాసం అక్షర దోషం ఉన్న ఇబ్బందులకు గురి చేసే కొనుగోలు కేంద్రాల నిర్వహకులు .కానీ సమాజంలో పలుకుబడి పరుపతి అధికారులతో స్నేహపూర్వక సంబంధాలు తదితర అంశాలు మంచిగా ఉంటే అక్రమాన్ని సైతం సక్రమంగా రికార్డు చేసుకొని ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేసి జేబులు నింపుకోవచ్చని ఈ ఘటన రుజువు చేస్తుంది. మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం నర్సింగాపూర్ కు చెందిన తాటి పెల్లి శ్రీనివాస్ అనే రేషన్ షాప్ డీలర్ గత సంవత్సరం క్రితం జైపూర్ మండలంలోని రామారావు పేట చెరువు కింద సమీపంలో రైస్ మిల్ నిర్మాణం చేశారు . రైస్ మిల్లుకు ఒకవైపు ఇందారం ఓపెన్ కాస్ట్ గని మట్టి గుట్టలు ఉన్నాయి. మిల్లుకు సమీపంలో ఓసిపి ఎవరు బర్డెన్ ఒక గుట్టను తలపిస్తుంది . రైస్ మిల్ నిర్మాణానికి స్థలం ఎంపిక అనేది 'ముఖ్యమైన అంశం . ఇక్కడ రైస్ మిల్లును ఒకసారి పరిశీలించినట్లయితే పర్యావరణం ఏ మాత్రం అనుకూలంగా లేదనేది స్పష్టంగా తెలుస్తుంది .పక్కనే సింగరేణి ఓపెన్ కాస్ట్ గని సంబంధించిన ఓవర్ బర్డెన్ మట్టిని గుట్టలుగా పోశారు . సంబంధిత రైస్ మిల్లుకు రెండు వందల మీటర్ల దూరంలో ఓసిపి గుట్ట ఉంటుంది. ఓపెన్ కాస్ట్ మట్టిగుట్టల దుమ్ము ధూళి రైస్ మిల్లులోకి వచ్చే అవకాశాలు ఉన్నా అనుమతులు రావడం విశేషం. అయినప్పటికీ సంబంధిత అధికారులు అనుమతులు ఎలా ఇచ్చారనేది జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది .అక్కడ రైస్ మిల్లు నిర్మాణం అంటే ఆ మిగతా 9లో..



# సిర్పూర్ నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి కృషి

- యుఐడిఎఫ్ పథకం కింద రు.18.70 కోట్లు
- హామి క్రింద గ్రామీణ రోడ్ల విస్తరణ
- ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు

**కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో నవంబర్ 1 ( జనం సాక్షి) :** సిర్పూర్ నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి కృషిచేసి ప్రజల కు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు తెలిపారు. శనివారం కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో మీడియా సమావేశంలో ఆయన రోడ్ల అభివృద్ధికి సంబంధించి వివరాలు వెల్లడించారు. కాగజ్ నగర్ మున్సిపాలిటీకి పట్టణ మాములుగా వసతుల కల్పన అభివృద్ధి నిధులు ( యుఐడిఎఫ్) పథకం కింద రు. 18.70 నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు తెలిపారు. రాష్ట్రంలోని మున్సిపాలిటీలకు మౌలిక వసతుల రహదారుల అభివృద్ధి కోసం రు. 15 కోట్లు మంజూరు చేయగా, కాగజ్ నగర్ మున్సిపాలిటీకి తన ప్రత్యేక విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదనంగా మరో రు. 3 కోట్లు మంజూరు చేసినట్లు వివరించారు. కాగజ్ నగర్ పట్టణంలోని రాజీవ్ గాంధీ చౌరస్తా, అంబేద్కర్ చౌక్, పొట్టి శ్రీరాములు చౌరస్తా, ఎన్టీఆర్ చౌరస్తా ల వద్ద జంక్షన్లో అభివృద్ధి మిగతా 9లో..

## ప్రమాద స్థలాన్ని పరిశీలించిన అధికారులు



**భీమదేవరపల్లి, నవంబర్ 01 (జనంసాక్షి) :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామ శివారులో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాద స్థలాన్ని అధికారులు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వరంగల్ కమిషనరేట్ రోడ్ సేఫ్టీ వింగ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, రవాణా శాఖ డిటిఓ రమేష్ రాథోడ్, ఎల్కతుర్తి సీఐ పులి రమేష్,నేషనల్ హైవే ఏఈ ప్రశాంత్‌తో పాటు స్థానిక ఎస్సై రాజు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితులను పరిశీలించారు. అధికారులు రహదారి పరిస్థితులు,హెచ్చరిక బోర్డులు,లైటింగ్,స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు వంటి అంశాలపై సమగ్ర పరిశీలన నిర్వహించారు. ప్రమాదాల నివారణ కోసం కాంట్రాక్టర్‌కు పలు సూచనలు చేశారు.రహదారి పనులు నాణ్యతతో పూర్తి చేయడంతో పాటు వాహనదారులకు స్పష్టంగా కనిపించే సూచికలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులు కాంట్రాక్ట్ ర్ కు సూచించారు.

## ఆడేల్లి పోచమ్మ అమ్మవారి పునఃప్రతిష్ట ఏర్పాట్లను పరిశీలించిన డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావ్



**నిర్మల్ బ్యూరో నవంబర్ 1,(జనంసాక్షి):** అడెల్లి మహా పోచమ్మ అమ్మవారి పునఃప్రతిష్ఠ మహోత్సవ ఏర్పాట్లను నిర్మల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు గారు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 3 నుంచి 7 వరకు వేదపండితుల ఆధ్వర్యంలో జరిగే మహోత్సవంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి ఆశీర్వాదాలు పొందాలని కోరుకున్నారు. కార్యక్రమ విజయవంతానికి కృషి చేస్తున్న అందరినీ అభినందించారు. అమ్మవారి కృపతో తెలంగాణ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి, బుల్లోజి నరసయ్య, అట్లా మహిపాల్ రెడ్డి, దశరథ్, రాజేశ్వర్, అయిర నారాయణరెడ్డి, కురువ నవీన్ రెడ్డి పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లు విడుదల చేయాలి

### పిడిఎస్యు తొరూరు డివిజన్ కార్యదర్శి ఉడుత వేణు




**తొర్రూరు, నవంబర్ 1 (జనంసాక్షి) :** డివిజన్ కేంద్ర పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వేణు మాట్లాడుతూ ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్లు ఫీజు రియంబర్స్మెంట్ 8,300 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్స రాలు గడుస్తున్న నేటికీ కూడా విద్యాశాఖ మంత్రి నియమించకపోవడం శోచనీయం, ఒక్క జూబ్లీహిల్స్ ఉపఎన్నిక కొరకు అజారుద్దీన్ కి మంత్రి పదవి ఇవ్వడం అనేది కాంగ్రెస్ పార్టీ అనైతికతకు నిదర్శనం విద్యార్థుల భవిష్యత్తును తాకట్టు పెట్టిన సొమ్మును జూబ్లీహిల్స్ లో ఎమ్మెల్యే గారు మరణించిన నాటి నుండి నేటి వరకు వందల కోట్ల రూపాయలు విడుదల చేసి అభివృద్ధి పనుల పేరిట దోచుకున్నరు. అబద్దాలకోరు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు విద్యార్థులకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం లో విఫలమయ్యాడు విద్యా భరోసా కార్డుతో మొదలుకొని అనేక అలవుగానీ హామీలతో గద్దెనెక్కి నేడు విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలో ఉన్నట్టే అంధకారంలోకి నెట్టేయడానికి ముందు వరుసలో నిలబడ్డాడు ఇలాగే జరిగితే రాబోయే రోజులలో పిడిఎస్యు విద్యార్థి సంఘం అన్ని విద్యార్థి సం ఘాలతో ఏకమై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు పోరాడుతుందని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో తొర్రూర్ డివిజన్ అధ్యక్షులు అఖిల్, ఉపాధ్యక్షులు సిద్దు,నాయకులు సాయి సందీప్,ఉదయ్ కిరణ్, పాల్గొన్నారు.

## చెన్నారావుపేట గ్రామ కాంగ్రెస్ నూతన అధ్యక్షుడిగా కంది నారాయణ రెడ్డి

### ప్రకటించిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్ధన రమేష్

**చెన్నారావుపేట, నవంబర్ 01 (జనంసాక్షి):** చెన్నారావుపేట గ్రామ కాంగ్రెస్ అద్యక్షుడిగా కంది నారాయణరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్దన రమేష్ తెలిపారు. శనివారం చెన్నారావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నికను నిర్వహించారు. నర్సం పేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు కంది నారాయణరెడ్డిని గ్రామ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసే విధంగా ప్రతి కార్యకర్త పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, జిల్లా కార్యదర్శి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపిపి కేతిడి వీరారెడ్డి, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు సాదు మధు సుధన్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నన్నెబోయిన రమేష్, మార్కెట్ డైరెక్టర్ కోరె కుమారస్వామి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు కడుదూరి సంపత్ రెడ్డి, మాజీ గ్రామ అధ్యక్షులు తాళ్ల పెల్లి నర్సయ్య గౌడ్, మండల ఉపాధ్యక్షులు గుగులోతు ఈర్య నాయక్, మండల కార్యదర్శి చెవ్వ వెంకన్న, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి



హరీష్, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యాక్షులు కందిక ప్రవీణ్ కుమార్, మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు బండి పద్మ, మాజీ ఎంపిటిసి ధోని కమలమ్మ, మాజీ సర్పంచ్ మేకల నర్సయ్య, జోరు వీరయ్య గౌడ్, మెంతుల రమేష్, కుండె కుమార స్వామి, తోట రాము, కందిక సునీల్, వనపర్తి చేరాలు, మాచర్ల ఎల్లగౌడ్, చిట్టె లింగయ్య, చెవ్వ సంపత్, గుగులోత్ రవి, కొల విజయ్, చిట్టె రవి, కేతిడి జైపాల్ రెడ్డి, మర్రి మల్లయ్య, సిద్ధ క్రాంతి, మోహన్ రెడ్డి, మల్లారెడ్డి, చంద్ర మౌళి, సమ్మి రెడ్డి, గోపు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ ఆరోగ్యమందిరాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

**నెక్కొండ, నవంబర్ 1 (జనంసాక్షి):** నెక్కొండ మండల కేంద్రంలోని రెడ్ల వాడ గ్రామపంచాయతీ పరిధిలో వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద దేవి, శనివారం రోజు ఆకస్మికంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నెక్కొండ పరిధిలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరము రెడ్ల వాడ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు, తో కలిసి తనిఖీ చేసినారు. అధిక వర్షం వలన ప్రజలకు ఆరోగ్య సమస్యలు ఉద్భవించే ప్రమాదం ఉన్నది కాబట్టి ఎలాంటి అంటు వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఇంటింటి జ్వరం సర్వే చేసి ప్రజలకు అందించవలసిన ఆరోగ్య సేవలు పైన సూచనలు చేశారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించినారు. ప్రతిరోజు ఇంటింటి సర్వే ద్వారా వచ్చే రిపోర్టులను జిల్లా అధికారులకు అందించాలని సూచించారు. ఎవరు కూడా ఉద్యోగంలో నిర్లక్ష్యం వహించకూడదని హెచ్చరించినారు అనంతరము జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు ప్రాథమిక ఆరోగ్య కేంద్రము నెక్కొండలో పర్యటించి అక్కడి సిబ్బంది హాజరు రిజిస్టర్ మెడికల్ స్టోర్ రిజిస్టర్ ఐ ఎల్ ఆర్ పరిశీలించి తగిన సూచనలు చేసినారు. అంటువ్యాధులు మలేరియా, ఫైలేరియా, చికెన్ గునియా ,డెంగ్యూ తీవ్రమైన నీళ్ల విరేచనాలు, జ్వరం, టైఫాడ్, వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశాలు ఉన్నందువలన ఆశా కార్యకర్త నుండి వైద్యాధికారి వరకు నిరంతరము గ్రామాలలో ఇంటింటి సర్వే ద్వారా వ్యాధుల నిర్ధారణ సేకరించి గ్రామాలలో మెడికల్ క్యాంపును నిర్వహించాలని సూచించారు. కలెక్టర్ ఆదేశానుసార ప్రకారము ఎవరికి ఎలాంటి సెలవులు మంజూరు, చేయడం



లేదని తెలుపుతూ ప్రతిరోజు రిపోర్టును జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో అందించాలని సూచించారు . ఎవరు కూడా వారి వారికి నిర్దేశించిన హెడ్ క్వార్టర్ లోని ఉండి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించి ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని హెచ్చరించినారు. గ్రామాలలో పంచాయతీరాజ్ శాఖ ద్వారా సమన్వయం చేసుకొని మలేరియా సిబ్బంది, వైద్య సిబ్బంది త్రాగునీటి క్లోరినేషన్, స్ప్రింగ్, ఫాగింగ్ చేపట్టాలని సూచించినారు. సిబ్బంది ఎవరు నిర్లక్ష్యం చేసిన వారిపైన సిసిఏ రూల్స్ ప్రకారం చర్యలు తీసుకొని పై అధికారులకు తెలియజేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు సిబ్బంది సీసీ నాగరాజు మొదలగువారు పాల్గొన్నారు.

## జూబ్లిహిల్స్ ఎన్నికల ప్రచారంలో

### బచ్చన్నపేట కాంగ్రెస్ నాయకులు

**బచ్చన్నపేట నవంబర్ 1 (జనంసాక్షి):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ తో పాటు బచ్చన్నపేట మండలం అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి పాల్గొని ప్రచారం నిర్వహించారు. శనివారం మాజీ కార్పొరే టర్ కిలారి మనోహర్, డివిజన్ అధ్యక్షులు మనోజ్ యాదవ్,డివిజన్ యూత్ అధ్యక్షుడు ఉట్ల వెంకట్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జెట్టా కార్తీక్ మిగతా కాంగ్రెస్ నాయకుల తో కలసి వెంగళరావునగర్ డివిజన్లలో ప్రచారం నిర్వహించిన అనంతరం వారు మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ,రేవంత్ రెడ్డి నాయకత్వం పట్ల ప్రజలలో అనూహ్య స్పందన , అడుగడుగున జూబ్లిహిల్స్ ప్రజలు బ్రహ్మరథం పడుతున్నా రని అన్నారు. ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ బారీ మెజారిటీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తపరిచారు.ప్రచారం తర్వాత నవీన్ యాదవ్ తండ్రి చిన్న శ్రీశైలం యాదవ్ ను మర్యాద పూర్వకముగా కలిసి ముందస్తు శుభాకాంక్షలు తెలిపామన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ మండల అధ్యక్షులు ఇస్మాయిల్ షరీఫ్, నాగి రెడ్డిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కుక్కల రాములు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గద్దరాజు. శ్రీనివాస్, అజయ్ పాల్గొన్నారు.



## రాజరాజేశ్వర ఆలయానికి నాగపడగ బహూకరణ

**దస్తూరాబాద్, నవంబర్ 1 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర ఆలయానికి దంపతులు శనివారం నాగపడగను అందించారని అర్చకుడు రాజేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన మారావేణి మౌనిక రవి దంపతులు వారి మొక్కులు తీర్చుకునే క్రమంలో స్వామికి నాగ పడగను అందించారాని ఆయన అన్నారు. కార్తీక మాసంలో స్వామికి నాగ పడగ సమర్పిం చడం వల్ల వారికి అంత శుభం జరుగుతుంది అని ఆయన అన్నారు. వారికి, కుటుంబానికి స్వామి కృప ఎల్ల వేళల ఉండాలని ప్రత్యేక పూజ నిర్వహించి, తీర్థ ప్రసాదాలు అందిచడం జరిగిందని అర్చకుడు తెలిపారు.



### శివ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో

# ఉచిత కంటి వైద్య శిబిరం



**బచ్చన్నపేట నవంబర్ 1(జనంసాక్షి):** బచ్చన్నపేట మండలంలోని కొన్నే గ్రామంలో శనివారం సామాజికవేత్త. గ్రామ ఆపద్బాంధవుడు కోడూరు శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో వినాయక ఫౌండేషన్ సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు గ్రామ ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్ చేస్తామన్నారు. అతి తక్కువ ధరలో కంటి అద్దాలు ఇవ్వబడతాయని డాక్టర్ల బృందం తెలిపింది.

## ఘనంగా శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి కళ్యాణం



**స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 01 (జనంసాక్షి) :** చిల్పూర్ మండల కేంద్రంలోని చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో కార్తీక మాసం శని వారం రోజును పురస్కరించుకొని ఆలయ కార్యనిర్వా హణాధికారి బి లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యం లో శ్రీ స్వామి వారి వార కల్యాణము వేద మంత్రోచరణలతో అర్చకు లు వైభవంగా నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి పట్టణాలనుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కళ్యాణ అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేయడం జరిగిం ది. ఈకార్యక్రమంలో దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ధర్మకర్తల మండలి సభ్యులు, దేవాలయ ఈవో లక్ష్మీప్రసన్న, జూనియర్ అసిస్టెంట్ కె మోహన్, ప్రధాన అర్చకుడు బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీ రంగాచార్యులు, కృష్ణమా చార్యులు, రికార్డ్ అసిస్టెంట్ వీరన్న, ఆలయ సిబ్బంది విశాల్, కృష్ణా, మహేష్, రాజశేఖర్, అన్నప్రసాద దాత లు ఓలం శ్రీధర్ సత్యవతి, పోచగాని సునీల్ కుమార్ అనూష, వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

# ఆపదలో అండగా మేముంటాం

### అఖిల్ మాల బండారి రసూల్

**బచ్చన్నపేట నవంబర్ 1 ( జనంసాక్షి) :** మండలంలోని 26 గ్రామాల్లో ఆపదలో ఉన్నవారికి తోచిన సహాయం చేసి ఆదుకుంటామని మండల యువ నాయకులు బండారి రసూల్. అఖిల్ మాల అన్నారు. కొద్దిరోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మండలంలోని బండనాగారం గ్రామానికి చెందిన నల్ల రాజేందర్ రెడ్డి దశదినకర్మ సందర్భంగా మృతుని కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజేందర్ మృతి చాలా బాధాకరమని ఆయన స్నేహితులందరం కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇజ్జగిరి రాములు, నాగకేశవ్, కార్తీక్, స్టాలిన్, అనిల్, కిరణ్, వెంకటేష్, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.



# ఇన్ ఫుట్ సబ్సిడీ విడుదల చేసి

## రైతులను ఆదుకోవాలి

### రైతు సంఘం నాయకుడు కిషన్ రావు



**నడికూడ, నవంబర్ 1 (జనంసాక్షి):** రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల లక్షలాది ఎకరాల్లో పత్తి సహా ఇతర పంటలకు ఘననీయమైన నష్టం వాటిల్లునందున ప్రభుత్వం పారదర్శకంగా పంట నష్టం అంచనా వేసి తక్షణమే ఇన్పుట్ సబ్సిడీ విడుదల చేయాలని తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాన్ వల్ల ముఖ్యంగా పత్తి పంటకు తీవ్ర నష్టం వాటిల్లిందని, సాధారణంగా ఎకరాకు 8 నుండి 9 క్వింటాళ్ల దిగుబడి రావాల్సిన చోట ఈసారి 5 క్వింటాళ్ల కు తక్కువగా దిగుబడి వస్తుందని అన్నారు. వర్షాలతో పత్తి నాణ్యత పడిపోవడంతో రైతులు ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర కంటే చాలా తక్కువ ధరలకు అమ్ముకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని పత్తి సహా అన్ని పంటలకు జరిగిన నష్టాన్ని విపత్తు నిర్వహణ నిధుల పరిధిలో చేర్చి పారదర్శకంగా అంచనా వేసి పంట నష్ట వివరాలను రైతు వారిగా, పంట వారీగా గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రదర్శించాలని కోరారు. ప్రస్తుత పరిస్థితులలో ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడి నష్టపోయిన ప్రతి రైతు కుటుంబాన్నీ ఆర్థికంగా బలంగా నిలబెట్టే చర్యలు చేపట్టాలని, ఇకనైనా వచ్చే రవి సీజన్ నుండైనా రాష్ట్రంలో పంటల బీమా అమలు చేయాలని రైతుల పక్షాన విజ్ఞప్తి చేశారు.

# రోడ్లపై చెత్త వేస్తే కఠిన చర్యలు

### మున్సిపల్ కమిషనర్ కే. సుష్మ



**పరకాల, నవంబర్ 1 (జనంసాక్షి):** రోడ్లపై చెత్త పడవేస్తే కఠిన చర్యలు తప్పవని పరకాల మున్సిపల్ కమిషనర్ కే. సుష్మ హెచ్చరిం చారు. మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాలను చెత్త రహిత ప్రదేశాలుగా గుర్తించడం జరిగిందని, నిత్యం స్వచ్ఛ ఆటోలు పట్టణం లోనీ అన్ని వీధులలో ఇంటింటికి, వ్యాపార సముదాయాలలో చెత్త సేకరణ జరుగుతుందని తెలిపారు. వ్యాపార సముదాయాలలో ఉత్పన్నమయ్యే చెత్తను స్వచ్ఛ ఆటోలోనే వేయాలని, నిర్లక్ష్యంగా రోడ్లపై వేస్తే మున్సిపల్ చట్ట ప్రకారం పెద్ద ఎత్తున జరిమానాలతో పాటు, చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఆరోగ్యవంతమైన పరకాల గా తీర్చిదిద్దుటకు ప్రతి ఒక్కరు తోడ్పడాలని కోరారు.

## విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో ముందుకెళ్లా

- మండల విద్యాశాఖ అధికారి... గాదె అనితాదేవి
- చెకుముకి టాలెంట్ టెస్ట్ పోస్టర్లను అవిష్కరిస్తున్న ఎంఈఓ అనితాదేవి



**మరిపెడ నవంబర్ 1 (జనంసాక్షి):** శాస్త్రీయ దృక్పథంతో ముందు కెళ్లాలని మరిపెడ విద్యాశాఖ అధికారి గాదె అనితాదేవి అన్నారు. శనివారం మరిపెడ హైస్కూల్లో మండలస్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ పోస్టర్లను జనవిజ్ఞాన వేదిక బాధ్యులతో కలిసి ఆమె ఆవిష్కరించి, మాట్లాడారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఎంతో అప్రమత్తం గా ఉండాలని సూచించారు. నవంబరు 7న పాఠశాలల స్థాయి, 21మండల స్థాయి, 28 జిల్లాస్థాయి, డిసెంబరు 12 నుండి 14 వరకు రాష్ట్ర స్థాయి పోటీలు ఉంటాయని జనవిజ్ఞాన వేదిక మరిపెడ మండల అధ్యక్షుడు బయగాని రాంమోహన్ తెలిపారు. ఈ కార్యక్రమ ంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు గౌరవ అధ్యక్షులు అనంతరావు, జన విజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్, చెకుముకి కన్వీనర్ షేక్ సుబాన్, సామాజిక న్యాయ విభాగం శ్రీశైలం, సభ్యులు దేవుల, నెహ్రూ, భువనేశ్వరి పాల్గొన్నారు.

## రోడ్డు వెడల్పు ఉపయోగకరంగా ఉండాలి

### సింగరేణి కార్మిక సంఘాల ఐక్య వేదిక



**బెల్లంపల్లి, నవంబర్ 1, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలో చేపట్టే రోడ్డు వెడల్పు ప్రజలందరికి ఉపయోగకరంగా ఉండాలని సింగరేణి ఐక్యవేదిక నాయకులు కోరారు. శనివారం బెల్లంపల్లి పట్టణంలో వారు విలేకరులతో మాట్లాడుతూ గతంలో చేపట్టిన రోడ్డు వెడల్పు ద్వారా చిరు వ్యాపారులు ఉపాధి కోల్పోయారని అన్నారు. అప్పుడు వారికి ప్రత్యామ్నాయం చూపిస్తామని చెప్పిన అధికారులు ఇప్పటి వరకు వారికి ప్రత్యామ్నాయం చూపించక అన్యాయం చేశారని ఆరోపించారు. ప్రస్తుతం సింగరేణి ఏరియా ఆసుపత్రి నుంచి వంద ఫీట్ల రోడ్డుకు శంకుస్థాపన చేశారని, దీనివల్ల ఇప్పుడు కూడా చిరు వ్యాపారులు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు. ఉపాధి కోల్పోయే చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయం చూపించిన తర్వాతే రోడ్డు వెడల్పు పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. అభివృద్ధికి తాము అభ్యంతరం తెలపడం లేదని, రోజువారి చిరు వ్యాపారులను ఉపాధి నుంచి గెంటేయడంపైనే అభ్యంతరం వ్యక్తం చేస్తున్నామని అన్నారు. ఈకార్యక్రమంలో సింగరేణి ఐక్యవేదిక నాయకులు ఠాకూర్ మణిరామ్ సింగ్, ఎండీ చాంద్ పాషా, అంబాలా మహేందర్, గోగర్ల శంకర్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## నానో యూరియా వాడిన రైతు పొలాన్ని సందర్శించిన... జిల్లా వ్యవసాయ అధికారి




**దస్తూరాబాద్, నవంబర్ 1 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన రత్నాల తిరుపతి అనే యువ రైతు పొలాన్ని శనివారం జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్ సందర్శించారు. ఆయన మాట్లాడుతూ రైతు ఉపయోగించిన నానో యూరియా వల్ల తన పొలం ఎలా ఉంది అని రైతుని అడిగి తెలుసుకున్నారు. సాధారణ యూరియా వాడిన పొలాన్ని, నానో యూరియా వాడిన పొలాన్ని చూసి తేడాను రైతుకు తెలియ పరిచడం జరిగిందని ఆయన అన్నారు. రైతు తిరుపతి మాట్లాడుతూ రైతులు మామూలు యూరియా స్థానంలో ఇప్పుడు నానో యూరియాని ఉపయోగించడం వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయని ఆయన అన్నారు. ఇది వ్యవసాయ రంగంలో ఒక కొత్త ఆవిష్కరణగా చెప్పుకోవచ్చని ఆయన అన్నారు. నానో యూరియా వల్ల చాలా లాభాలు ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి తిరుపతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వాగులో కొట్టుకపోయిన

## గేదె ప్రభుత్వం ఆదుకోవాలి

**శాయంపేట, నవంబరు 1 (జనంసాక్షి):** మొంథా తుఫాను ప్రభావంతో బుధ వారం కురిసిన భారీ వర్షానికి గేదె వరదలో కొట్టుకుపోయింది. మండలంలోని రాజు పల్లి గ్రామానికి చెందిన గజ్జెల రాజు కు చెందిన గేదె మేతకు వెళ్లి ముత్యాలమ్మ కుంట నుండి ఎర్ర వాగుకి వచ్చే వరదలో కొట్టుకు పోయిందని బాధితుడు రాజు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. దాని విలువ సుమారు 80 వేల రూ ఉంటుందని తెలిపారు. చూస్తుండగానే ఆ పశువు కొట్టుకపోవడం బాధ కలిగించిందని అన్నారు. ప్రభుత్వం స్పందించి నష్టపరిహారం కింద ఆదుకోవాలని వేడుకుంటున్నాడు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ఖానాపూర్ నవంబర్ 01 (జనంసాక్షి):** పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని శనివారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని అన్నారు. రైతులు తమ పంటను ప్రభుత్వానికే అమ్మాలని సూచించారు. నిర్ణిత సమయానికి కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ మాట్లాడుతూ.. రైతులకు వరి ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు కలుగకూడదని అన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. వరి ధాన్యం శుభ్రపరిచే యంత్రాన్ని కలె క్టర్, ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, తహసీల్దార్ ఏ.సుజాత రెడ్డి, ఏడిఏ సుజాత, ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్‌లు పడిగెల భూష ణ్, అబ్దుల్ మజీద్, మాజీ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లు రాజూరా సత్యం, కావలి సంతోష్ లతోపాటు పలువురు అధికారులు, నాయకులు, రైతులు, పాల్గొన్నారు.

# తహశీల్దార్‌కు వినతి పత్రం



**దస్తురాబాద్, నవంబర్ 1 (జనంసాక్షి):** మండల కేంద్రంలో శనివారం బీజేపీ నాయకులు తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు పానుగంటి రాజు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు భారత గౌరవాన్ని అవమానపరిచేలా ఉన్నాయని అన్నారు. పాకిస్తాన్ భారత్ పై దాడి చేసిన, భారత్ ప్రతిస్పందించలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు దేశ గౌరవాన్ని దెబ్బతీసే విదంగా ఉన్నాయని, మన సైనికులు చేసిన త్యాగాన్ని అపహాస్యం చేయడమేనని ఆయన అన్నారు. దేశం కోసం త్యాగం చేసిన వీర జవాన్ల మనోభావాలను దెబ్బతీసే విధంగా, బాధ్యత గల స్థాయిలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రాజకీయ వేదికపై నుండి అవమానకర వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటని ఆయన అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ ఉగ్రవాదాన్ని నిర్మూలించేందుకు ధైర్యంగా ముందడుగు వేసిందని ఆయన అన్నారు. ఆపరేషన్ సింధూర్లో భాగంగా భారత సైన్యం పాకిస్తాన్ భూభాగంలో ఉగ్ర శిబిరాలను ధ్వంసం చేసి ప్రపంచానికి భారత శౌర్యాన్ని చూపించిందని ఆయన అన్నారు. ఇది ప్రతి భారతీయుడు గర్వించదగ్గ క్షణం అని, ప్రపంచ దేశాలు కూడా భారత ధైర్యాన్ని ప్రశంసిస్తున్నాయని ఆయన అన్నారు. ఈ సమయంలో దేశాన్ని దేశ సైనికుల ఆత్మగౌరవాన్ని అవమానించే విధంగా మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజలు తగిన బుద్ది చెప్పడం ఖాయమని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే దేశ ప్రజలతో పాటు భారత సైనికులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నామని మండల అధ్యక్షుడు రాజు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబెర్ కోడిమెల లక్ష్మణ్, దాసరి వెంకటరమణ, రాజగౌడ్, బరిగేలా గంగాధర్, గోపు సత్తన్న పాల్గొన్నారు.

# నూతన ఎస్సైని కలిసిన బిఆర్ఎస్ నాయకులు

శాలువాతో సన్మానం



**పెద్దవంగర నవంబర్ 01 (జనంసాక్షి):** మండల నూతన ఎస్ఐగా పదవి బాధ్య తలు స్వీకరించిన చిలువేరు ప్రమోద్ గౌడ్ ని కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలు వతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య,మరియు మండల ఉపాధ్యక్షుడు కనుకుంట్ల వెంకన్న,మాజీ సర్పంచ్లు వేముల రఘు,గుగులోతు పటేల్ నాయక్,గ్రామ అధ్యక్షుడు ఆరుట్ల వెంకట్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ ఎర్ర వెంకన్న, అంగోత్ శంకర్,గ్రామ యూత్ అధ్యక్షుడు అనపురం రాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీకి కంప్యూటర్ బహుకరించిన గంగుల మనోరంజన్ రెడ్డి

- మనోరంజన్ రెడ్డిని సన్మానించిన గ్రామ పంచాయతీ కార్యదర్శి



**స్టేషన్ ఘన్ పూర్, నవంబర్ 01 (జనంసాక్షి) :** మండలంలోని కొత్తపెల్లి గ్రామానికి చెందిన సివిల్ కాంట్రాక్టర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా యువ నాయకుడు గంగుల మనోరంజన్ రెడ్డి బిజినెస్ నిమిత్తం వేరే ప్రాంతంలో ఉన్నప్పటికీ తను జన్మించిన సొంత ఊరు మీద ప్రేమతో గ్రామపంచాయతీ కార్యాలయానికి కంప్యూటర్ ను బహుకరించారు. ఇట్టి కంప్యూటర్ ను శనివారం రోజున గ్రామపంచాయతీ కార్యదర్శి నర్మద కు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ వాస్తవ్యుడు, సివిల్ కాంట్రాక్టర్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గంగుల మనోరంజన్ రెడ్డి మాట్లాడుతూ కన్న ఊరు మీద ప్రేమతో ఊరిలో ఏం జరిగినా ఏదో తనకు తోచి నంత సహాయం చేయాలని ఉద్దేశంతో ఇప్పటివరకు ఎప్పుడూ ముందు ఉంటూ హనుమాన్ గుడి నిర్మాణా నికి, బాల వికాస వాటర్ ప్లాంట్ కు, అంతకుముందు గ్రామపంచాయతీకి సీసీ కెమెరాలు కూడా ఇప్పియడం జరిగిందని అన్నారు. ఇప్పుడు మన గ్రామపంచాయతీ కార్యాలయంకి కంప్యూటర్ బహుకరణ ఇవ్వడం జరిగిందని అన్నారు. గ్రామ పంచాయతీకి కంప్యూటర్ బహుకరించినందుకు గాను గ్రామ పంచాయతీ కార్య దర్శితో పాటు,పంచాయతీ సిబ్బంది,యూత్ నాయకులు మనోజ్ రెడ్డిని శాలువాతో ఘనంగాస న్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నర్మద,కారోబార్ కుమార్, మారబోయిన దశరథ ముదిరాజ్ , బూర్ శేఖర్ గౌడ్ గ్రామపంచాయతీసిబ్బంది గోవిందు నర్సయ్య, బాబు, నవీన్, లక్ష్మి పాల్గొన్నారు.

# మహాసభ కరపత్రాన్ని ఆవిష్కరించారు

- కల్లుగీత కార్మిక సంఘం జిల్లా మహాసభను విజయవంతం చేయాలని



**పెద్దవంగర నవంబర్ 01(జనంసాక్షి):** కల్లుగీత కార్మిక సంఘం జిల్లా మహాసభను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రథమ సలహాదారుడు గునిగంటి మోహన్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో మహాసభ కరపత్రాన్ని రాష్ట్ర ప్రథమ సలహాదారుడు గునిగంటి మోహన్ మండల అధ్యక్షుడు అనపురం చంద్రమౌళి ప్రధాన కార్యదర్శి కొయ్యడి యాకయ్య, కలిసి మహాసభ కరపత్రాన్ని ఆవిష్కరించారు తరువాత మోహన్ మాట్లాడుతూ.జిల్లా మూడో మహాసభను నవంబర్ 14వ తేదీన విజయవంతం చేయాలని ద్విచక్ర వాహనాలు ఇవ్వాలి సభ్యులందరికీ గీతన్న భీమా పథకం అమలు చేయాలి ప్రమాదానికి గురై చనిపోయిన వారి కుటుంబాలకు నెల రోజుల్లోపు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి తాటి ఈత చెట్లు నరికిన వారిపై చర్యలు తీసుకోవాలి ప్రతి గ్రామంలో కమ్యూనిటీ భవనం నిర్మించాలి ప్రతి జిల్లాలో నీరా తాటి ఈత ఉత్పత్తుల కేంద్రాలు ఏర్పాటు చేయాలి గీతా కార్మికులకు కోరారు మహాసభకు ముఖ్య అతిథిగా కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల వెంకటరమణ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో బొమ్మెర శ్రీను బొమ్మెర బిచ్చాలు,యాకయ్య సోమల్లు,మద్దెల గురువయ్య వెంకన్న,తండాల సత్య నారాయణ సంపత్ బండి లచ్చయ్య,ఎరుకల సమ్మయ్య, బొమ్మెర సోమన్న తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ ఎస్సై మృతి



**చెన్నారావుపేట, నవంబర్ 1 (జనంసాక్షి):** కుటుంబ కలహాలతో చెన్నారావు పేట, ఖానాపురం మండలాల్లో స్పెషల్ బ్రాంచ్ ఎస్సైగా పనిచేస్తున్న మహమ్మద్ హాఫీజోద్దీన్(60) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాల్లోకి వెళితే... నర్సంపేట పట్టణంలోని వల్లభ్ నగర్‌లో నివాసముంటున్న హాఫీజోద్దీ న్ గత నాలుగు సంవత్సరాలుగా చెన్నారావుపేట, ఖానాపురం మండలాల్లో స్పెషల్ బ్రాంచ్ ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్నా డు. శుక్రవారం పొద్దంతా పాస్ పోర్టుల వెరిఫికేషన్ విధుల్లో ఉండి సాయంత్రం ఇంటికి చేరుకున్నాడు. కుటుం బ కలహాల నేపథ్యంలో మనస్థాపానికి గురై క్షణికావేశంలో శుక్రవారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. చుట్టుపక్కల వారు గమనించి చికిత్స నిమిత్తం నర్సంపేటలోని జిల్లా ఆసుపత్రికి తరలించగా పరిస్థి తి విషమంగా ఉండడంతో ఎంజీఎం కు తరలించారు. వైద్యుల సూచనల మేరకు అక్కడినుండి హనుమకొండలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు తెలిపారు. ఈయన ఫిబ్రవరిలో పదవి విరమణ పొందనున్నారు. ఇతనికి భార్య, ముగ్గురు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే: డీఈఓ దర్శనం భోజన్న



**నిర్మల్ బ్యూరో,నవంబర్01,(జనంసాక్షి) :** కదం ఉన్నత పాఠశాలను శనివారం జిల్లా విద్యాశాఖాధికారి దర్శనం భోజన్న ఆకస్మికంగా సందర్శించి, విద్యార్థులు, ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఉపాధ్యాయులు క్రమశిక్షణతో బోధన చేయాలని, ప్రతి విద్యార్థి పాఠాలు అర్థం చేసుకున్నాడా లేదా అని ప్రతి రోజూ పరిశీలిం చాలన్నారు. ప్రత్యేక తరగతులు, స్లిప్ పరీక్షలు, లైబ్రరీ, క్రీడా పీరియడ్‌లు క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. పాఠశాల సంబంధ అన్ని వివరాలను యూ డైస్‌లో సమయానికి ఆన్లైన్‌లో నమోదు చేయాలని, విద్యార్థుల హాజరుపై శ్రద్ధ పెట్టాలని చెప్పారు. అలాగే ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా వంటి ఆన్‌లైన్ వనరులను ఉపయోగించి విద్యార్థులు కొత్త విషయాలు నేర్చుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. పాఠశాల అభివృద్ధి అందరి బాధ్యతగా భావించి, సమన్వయంతో ముందుకు సాగాలని డీఈఓ పిలుపునిచ్చారు.

# వ్యవసాయ శాఖ అధికారులు అంకితభావంతో పనిచేయాలి

వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే డా.భూక్యా మురళీ నాయక్

**మహబూబాబాద్ ప్రతినిధి, నవంబర్ 1 (జనంసాక్షి):** మొంథా తుఫాన్ ప్రభావంతో మహబూబాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా భారీ వర్షాలు కురవడంతో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఈ నేపథ్యంలో శనివారం మహబూబాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డా.భూక్యా మురళీ నాయక్ వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా,, మురళి నాయక్ మాట్లాడుతూ ఏ ఒక్క రైతు నష్టం చవిచూడకుండా పంట నష్టాన్ని సమగ్రంగా అంచనా వేయాలని రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని వారు సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు అంకితభావంతో పనిచేసి రైతులకు భరోసానిచ్చే విధంగా వ్యవహరించాలని అధికారులను ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి విజయ నిర్మల,సహాయ వ్యవసాయ సంచాలకులు అజ్మీరా శ్రీనివాసరావు, మండల వ్యవసాయ అధికారులు అబ్దుల్ మలిక్, మహేందర్ వెంకన్న రాజు పాల్గొన్నారు.



# పంట నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాలి

**టేకుమట్ల నవంబర్ 01జనంసాక్షి**

## బిఆర్ఎస్ కార్మిక శాఖ మండల అధ్యక్షుడు నేరెళ్ల రామకృష్ణ గౌడ్



టేకుమట్ల, నవంబర్ 01బీ మెంథా తుపానుతో వచ్చిన వరదల వల్ల రైతులకు తీవ్ర నష్టం జరిగిందని, ప్రభుత్వం వెంటనే స్పందించి వేగవంతంగా దెబ్బతిన్న పంటలను సర్వే చేసి. పంట నష్టపోయిన రైతులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని టేకుమట్ల జెఎసి కన్వీనర్, టిఆర్ఎస్ పార్టీ కార్మిక శాఖ టేకుమట్ల మండల అధ్యక్షుడు నేరెళ్ల రామకృష్ణ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ, తుఫాన్ ఊహించలేనిదని, రైతులకు జరిగిన నష్టం మాటల్లో చెప్పలేనిదని అన్నారు. ధాన్యం తడిసిపోవడం, పంటలు నేలరాలిపోవడం, వరదల్లో కొట్టుకుపోవడం చూసి రైతులు తీవ్ర మనోవేదనకు గురయ్యారని అన్నారు. ఆరుగాలం శ్రమించి కోతకు సిద్ధమైన పంట నీటిపాలైందని, రైతుల కష్టం వృథా అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల బాధ వర్ణనాతీతమని, వారిని మానవతా దృక్పథంతో ఆదుకోవాలి అని ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి జరిగిన నష్టాన్ని ప్రత్యక్షంగా చేశారని, ప్రభుత్వానికి నివేదికలు పంపించి నష్టపరిహారం త్వరగా వచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. యూరియా, విత్తనాలు దొరకక, రైతు భరోసా ఆలస్యమై, ఇప్పటికే రైతులు ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతులకు జరిగిన నష్టాన్ని నివేదికలు తెప్పించుకొని వెంటనే నష్టపరిహారం రైతుల అకౌంట్లలో జమ చేయాలి అని, హామీలు ఇవ్వడం కాదు రైతులను ఆదుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేనియెడల రైతులతో కలిసి పోరాటం చేస్తామని హెచ్చరించారు.

# ప్రత్యేక లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలి




**హనుమకొండ ప్రతినిధి నవంబర్ 1(జనం సాక్షి)** వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు వి.బి. నిర్మలా గీతాంబ, డాక్టర్ కె.పట్టాభిరామారావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తులు మాట్లాడుతూ "రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలను అనుసరించి తేదీ: 15 నవంబర్ 2025 శనివారం ప్రత్యేక లోక్ అదాలత్ %-% కార్యక్రమం మన వరంగల్, హనుమకొండ జిల్లా కోర్టు మరియు నర్సంపేట, పర్కాల కోర్టులలో నిర్వహించబడుతుంది అని తెలిపారు.ఈ ప్రత్యేక లోక్ అదాలత్ ద్వారా పెండింగ్ లో ఉన్న క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్, వివాహ సంబంధిత కేసులు, మోటార్ ప్రమాద క్లెయిములు, చెక్ బౌన్స్ కేసులు మరియు చిన్న చిన్న వివాదాల పరిష్కారములు పరిష్కరించుకోవచ్చని తెలిపారు .ఈ ప్రత్యేక లోక్ అదాలత్ కక్షిదారులు ఇబ్బందికి గురికాకుండా, రాజీమార్గం ద్వారా తమ సమస్యలను పరిష్కరించే విధంగా వెసులుబాటు కల్పిస్తున్నాము.ఈ ప్రత్యేక లోక్ అదాలత్ ద్వారా కేసుల పరిష్కారం త్వరితంగా మరియు ఇరుపక్షాల అంగీకారంతో రాజీ కుదిర్చేలా ఉంటుంది.ఈ సందర్భంగా న్యాయ సేవాధికార సంస్థ, వరంగల్ ఆధ్వర్యంలో తుఫాను వల్ల నష్టపోయిన వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రజలకు చేయూతగా హెల్ప్ డెస్క్ ను న్యాయ సేవా సదన్ బిల్డింగ్ లో సోమవారం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

## వరద ముంపు నివారణకు చర్యలు చేపట్టండి

### కమిషనర్ తో కలిసి భద్రకాళి బండ్ సందర్శన



**వరంగల్ ఎంజీఎం, నవంబర్ 1(జనంసాక్షి):**వరద ముంపు నివారణకు తగు చర్యలు చేపట్టాలని నగర మేయర్ గుండు సుధారాణి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.శనివారం భద్రకాళి బండ్ (రామన్న పేట వైపు) ప్రాంతం లో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి మేయర్ సందర్శించి సమర్థవంత నిర్వహణకు అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తుఫాను ప్రభావం వల్ల 29 వ డివిజన్ రామన్న పేట లోని పలు కాలనీలు నీట మునగడం జరిగిందని భద్రకాళి బండ్ లోని వరద నీటి ప్రవాహం రామన్న పేట వైపు మరలడం వల్ల ఈ ప్రాంతం లోని లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయని ఇట్టి సమస్య నివారణకు సరియగు ప్రత్యామ్నాయాన్ని ఇంజనీరింగ్ అధికారులు చూపాల్సిన అవసరం ఉందని మేయర్ ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఎం హెచ్ ఓ డా.రాజేష్, ఈ ఈ రవి కుమార్, డి ఈ రాగి శ్రీకాంత్, సానిటరీ సూపర్ వైజర్ గోల్కొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

## రైతులకు బోనస్ పైసలు ఎగ్గొట్టారు

## మాజీ మంత్రి దయాకర్ రావు

**పాలకుర్తి, నవంబర్ 01(జనంసాక్షి)** మొంథా తుఫాన్ వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని లక్ష్మీనారాయణపురం గ్రామంలో రైతు పోగు అశోక్ కు చెందిన వరి పంట నేల వాలడంతో మాజీ మంత్రి దయాకర్ రావు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. గత ఏడాది రైతుల వద్ద కొనుగోలు చేసిన దాన్యానికి బోనస్ పైసలు ఇంత వరకు ఇవ్వలేని దుస్థితి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో రైతులకు వచ్చిందని విమర్శించారు. దాన్యం నింపేందుకు గోనె సంచులు ఇచ్చే పరిస్థితి ప్రభుత్వానికి లేదన్నారు. మొంథా తుఫాన్ వరిపంట, పత్తి. మొక్కజొన్నలు దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షం వల్ల తడిపిన వరి దాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సీఎం అవగాహన లేని పాలన వల్లనే రైతులందరు అగమైతున్నారని విమర్శించారు. నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ. 25 వేలు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట నాయకులు పసునూరి నవీన్, మాజీ ఎంపీపీ నాగిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్ రావు, ఎఫ్ ఎస్ సి ఎస్ చైర్మన్ అశోక్ కొమురయ్య, కత్తి సైదులు, పాము తదితరులు ఉన్నారు.



# భక్తులతో రద్దీగా మారిన మల్లూరు క్షేత్రం



**మంగపేట, నవంబర్ 01 (జనంసాక్షి)**తెలంగాణ రాష్ట్రంలో రెండవ యాదగిరిగుట్టగా సుప్రసిద్ధి చెందిన మండలంలోని మల్లూరు శ్రీ హేమాచల కొండలపై స్వయంభుగా వెలసిన ఆదిలక్ష్మి, చెంచులక్ష్మి సమేత లక్ష్మీనరసింహస్వామి సన్నిధికి భక్తులు శనివారం అధిక సంఖ్యలో తరలిరావడంతో ఆలయ ప్రాంగణం అంతా భక్తులతో రద్దీగా మారింది. స్వామివారిని దర్శించుకోవడం కొరకు భక్తులు సుదూర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. హైదరాబాద్, ఖమ్మం, వరంగల్, కరీంనగర్ నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి భారీ సంఖ్యలో వచ్చారు. భక్తులు ముందుగా చింతామణి జలధారల వద్ద పుణ్య స్నానాలు ఆచరించి జలాంజనేయస్వామిని, పంచముఖాంజనేయ స్వామిని, రమ సత్యనారాయణ స్వామిని దర్శించుకున్నారు. అనంతరం కొండపై స్వయంభుగా వెలసి విరాజిల్లుతున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామిని పక్కనే కొలువుదీరిన ఆదిలక్ష్మి, చెంచులక్ష్మి అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి మూలవిరాటకు ప్రదానార్చకుడు ముక్కామల రాజశేఖరశర్మ, ఆలయ అర్చకులు పవన్ కుమారాచార్యులు, ఏడునూతన ఈశ్వరచంద్ రామానుజన్ శర్మ, ముక్కామల వెంకటనారాయణ శర్మ, అనిపెద్ది రాజీవ్ నాగశర్మ లు తిలా తైలాబిషేకాలు చేసి నూతన పట్టు వస్త్రాలు, గజమాలతో సుందరంగా అలంకరించి భక్తులకు దైవ దర్శనం గావించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లను ఈవో మహేష్ పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సీతారాములు, లక్ష్మీనారాయణ, శేషు, అజయ్, గణేష్, నవీన్, నాగార్జున్, మహేష్, పుల్లయ్య లు పాల్గొన్నారు.

## హైదరాబాదుకు తరలిన ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ నాయకులు



**పెద్దవంగర నవంబర్ 01(జనం సాక్షి )**ప్రధాన న్యాయమూర్తులు, న్యాయమూర్తులపై దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని ఎం ఎస్ పీ జాతీయ నాయకుడు గుగ్గిళ్ల పీరయ్య, జిల్లా ఇన్చార్జి సుబ్బారావు అన్నారు. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయిపై ఇటీవల జరిగిన దాడికి నిరసనగా శనివారం హైదరా బాదులో నిర్వహించే ర్యాలీకి మండలం నుంచి ఎంఎస్పి, ఎంఆర్పిఎస్ నాయకులు భారీగా తరలి వెళ్లారు. అంతకుముందు వారు మాట్లాడుతూ అందరూ కలిసిమెలిసి ఉంటూ మందకృష్ణ మాదిగ సూచనలు పాటిస్తూ రాజకీయాల్లో రాణించాలన్నారు. హైదరాబాద్ కు వెళ్లే వాహనాలకు వారు పార్టీ జెండా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి చిలుక సిద్ధు ,ఎంఎస్పీ మండల ఇన్చార్జి సైదులు, విహెచ్పిఎస్ నాయకులు,జలగం శ్రీనివాస్,ఈదురు వెంకటేశ్వరరావు,రాంపాక ఐలయ్య నాయకులు సిలుక సైదులు ,సుంకరి యాకన్న ,జలగం సోమయ్య ,జలగం బెత్ సోమయ్య,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహన కల్పించిన ఆర్కేపీ పోలీసులు



**రామకృష్ణాపూర్, నవంబర్ 1(జనంసాక్షి):** రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు రామకృష్ణాపూర్ పోలీసులు పులిమడుగు గ్రామంలో రోడ్డు భద్రతా అవగాహన సదస్సు నిర్వహించారు. శనివారం జరిగిన సదస్సులో రామకృష్ణాపూర్ ఎస్సై రాజశేఖర్ పాల్గొని, గ్రామ ప్రజలకు ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతను వివరించారు.వాహనాలు నడిపేటప్పుడు పాటించవలసిన జాగ్రత్తలు, సేఫ్టీ గేర్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపకూడదనే అంశాలపై ఎస్సై రాజశేఖర్ వివరంగా చెప్పి, గ్రామ యువకులు, వాహనదారులతో ట్రాఫిక్ నియమాలు పాటించే ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం గ్రామ ప్రజలు, యువకులతో కలిసి రోడ్డు భద్రత కమిటీ ని ఏర్పాటు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ కమిటీ గ్రామస్థాయిలో రోడ్డు భద్రత చర్యలను పర్యవేక్షిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ వీ.పీ.ఓ. వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ సత్తయ్య, జాతీయ రహదారి శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అఖండజ్యోతి దర్శనం విజయవంతం చేయాలి



పాలకుర్తి, నవంబర్ 01(జనంసాక్షి): శ్రీ సోమేశ్వర లక్ష్మీనర్సింహా స్వామి ఆలయంలో ఈ నెల 5న కార్తిక పౌర్ణమిని పురస్కరించుకొని నిర్వహించే అఖండజ్యోతి దర్శనాన్ని విజయవంతం చేయాలని దేవస్థానం సూపరిం టెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఆలయ ప్రాంగణంలో ప్రచార రథాలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్నేళ్ల నుంచి శ్రీ సోమేశ్వరల క్ష్మీనర్సింహస్వామి ఆలయంలో అఖండజ్యోతి దర్శనం కార్యక్రమాన్ని నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. అఖండజ్యోతి కార్యక్రమానికి అవసరమైన నూనె, వత్తులు, కర్పూరాన్ని ప్రతి ఇంటి నుంచి ప్రచార రథంలో అందజే యాలని కోరారు. ఈ ప్రచార రథాలను ఉమ్మడి వరంగల్, నల్లగొండ జిల్లాలో పంపిస్తున్నట్లు తెలిపారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవా లని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది రాములు, కమ్మగాని సతీష్, మెరుగు మధు, దేవగిరి లక్ష్మన్న, డి.వి.ఆర్. శర్మ, అనిల్ శర్మ, మత్త గజం నాగరాజు. తదితరులు ఉన్నారు.

## సేంద్రియ గ్రామీణ ఉత్పత్తుల ప్రోత్సాహానికి నూతన ఆరంభం

- జాతీయ ఆర్గానిక్ రైతుల సంతను ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని , జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ, నవంబర్ 1 (జనంసాక్షి): ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రోత్సహించే దిశగా, సేంద్రియ వ్యవసాయం మరియు చేనేత ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు శనివారం పబ్లిక్ గార్డెన్స్ లోని నేరెళ్ల వేణుమాధవ్ కళ వేదికలో ఏర్పాటు చేసిన జాతీయ ఆర్గానిక్ రైతుల సంతను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్‌తో కలిసి ప్రారంభి ంచారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ సేంద్రియ ఉత్పత్తుల వినియోగం ఆరోగ్యానికి మేలు చేస్తుంది. గ్రామీణ రైతులు ఉత్పత్తి చేసే ఆర్గానిక్ ఆహార పదార్థాలు, నేటి మారుతున్న మోడ రన్ ఫుడ్ కంటే ఎంతో మెరుగైనవి అన్నారు.ఈ సంత ద్వారా స్థానిక రైతుల కు కొత్త మార్కెట్ అవకాశాలు లభిస్తాయి. వినియోగదారులు కూడా నాణ్య మైన సేంద్రియ ఉత్పత్తులను నేరుగా రైతుల వద్ద పొందగలరు తెలిపారు.

## ప్రేమ్ సాగర్‌కు ఘన నివాళులు

### ఎన్హెచ్ఆర్సి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ భద్రయ్య



ములుగు/ వెంకటాపూర్,నవంబర్ 01 (జనంసాక్షి): జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్హెచ్ఆర్సి) ములుగు జిల్లా వెంకటాపూర్ మండ ల కమిటీ ప్రధాన కార్యద ర్శి లతా సాగర్ భర్త ప్రేమ్ సాగర్ శనివారం ఉదయం మర ణించగా మండలంలోని నల్లగుంట గ్రామంలో జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్హెచ్ఆర్సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య వారి కుటుంబాన్ని పరామర్శించి మృతదేహానికి నివాళులర్పించారు.ప్రేమ్ సాగర్ మరణం పట్ల విచారం వ్యక్తం చేశారు.వారి వెంట జిల్లా అధ్యక్షులు పెట్టెం రాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి సన్నగుండ్ల వెంకటేశ్వర్లు, వెంకటా పూర్ మండల అధ్యక్షులు ఎనబోతుల రాజు,ములుగు మండల అధ్యక్షులు డాక్టర్ వీరమల్ల రాము,చర్లపల్లి సతీష్ గౌడ్ జిల్లా,మండల నాయకులు ఉన్నారు.

# పర్వతగిరి మండలములో కొంకపాకలో తుఫాన్ వల్ల నష్టపోయిన రైతుల పంటలను పరిశీలించిన

- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు
- తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ. 30వేలు నష్టపరిహారం ఇవ్వాలి
- ఇండ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేయాలి
- చనిపోయిన కుటుంబాల వారికి రూ.25 లక్షలు ఎక్స్ గ్రేషియో చెల్లించాలి

పర్వతగిరి , నవంబర్1 (జనంసాక్షి): వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలో నష్టపోయిన రైతు పొలాలను కొంకపాక గ్రామంలో శనివారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరిశీలించారు. ఇటీవల భారీ తుఫాన్ తో లక్షలాది ఎకరాలలో పంటల నష్టం జరిగి రైతులు కన్నీరు మున్నీరుగావిలపిస్తున్నారని వారిని ఆదుకునేందుకు ఎకరానికి 30 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని తడిసిన ధాన్యాన్ని మొత్తంగా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కనీ వినీ ఎరుగని రీతిలో మొంథా తుఫాన్ సృష్టించిన బీభత్సంతో ఇండ్లు నేలమట్టమైనాయని సర్వస్వం కోల్పోయిన పేదల బ్రతుకులు అగమ్య గోచరంగా తయారైనాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు .రోడ్లు దెబ్బతిన్నాయని వివిధ డిపార్ట్మెంట్లకు వేలాది కోట్ల రూపాయల నష్టం జరిగిందన్నారు. వరదలలో చిక్కుకొని ప్రమాదవశాత్తు ఎందరో తమ ప్రాణాలు కోల్పోయారని, ఆవులు గేదెలు ఎడ్లు మొదలైన పశువులు మేకలు గొర్రెలు అనేకంచనిపోయాయన్నారు. ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన తుఫాన్ భారీ వర్షాలు వరదల వలన జరిగిన అన్ని రకాల నష్టాల వివరాలను క్షేత్రస్థాయిలో సేకరించి నష్ట పోయిన, ఇబ్బందుల పాలైన వారిని అన్ని విధాల ఆదుకునేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఇండ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేయాలని, తాత్కాలిక సహాయంగా రూ.20 వేలు, 50 కిలోల బియ్యం, బెడ్ షీట్స్ ,చెద్దర్లు ,బట్టలు ఇవ్వాలని, ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు రూ.25 లక్షలు ఎక్స్ గ్రేషియో ఇవ్వాలని, పశువులు గొర్రెలు చనిపోయిన కుటుంబాలకు తగిన విధంగా నష్టపరిహారం చెల్లించాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు డిమాండ్ చేశారు. మాజీ మంత్రి వెంట టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, చైర్మన్ ఎం మనోజ్ కుమార్ , మాజీ జిల్లా రైతు బందు సభ్యులు చింతపట్ల సోమేశ్వర్ రావు , మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు చిన్నపాక శ్రీనివాస్ , పర్వతగిరి మాజీ ఎంపీటీసీ మాదుగుల రాజు , కరిమిళ్ల మోహన్ రావు బి ఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు మేరుగు వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచులు వర్కాల రమేష్ బండి సంతోష్,రంగు కుమార్ (ఫర్టిలైజర్స్) బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామాల స్థితి గతులపై అల్ ఇండియా అధికారుల అధ్యయనం



నేరడిగొండ నవంబర్ 1 (జనంసాక్షి): గ్రామాల స్థితి గతులపై అల్ ఇండియా అధికారుల అధ్యయనం అల్ ఇండియా అధికారుల టీం శనివారం రోజున మండలం లోని కుమారి గ్రామంలో నాలుగు రోజులు ఉండి గ్రామ స్థాయిలో ప్రజల జీవన ప్రమాణాలు ఎలా ఉంటాయి,ప్రజలకు ప్రభుత్వ పథకాలు ఏలా చెరుతు న్నాయి,దీని వల్ల వారి జీవన స్థితిగతులు ఎంత వరకు బాగు పడుతున్నాయి,వివిధ ప్రభుత్వ శాఖలు ఎలా పని చేస్తున్నాయి.ప్రజలు ఎంత వరకు లాభం పొందుతారు. ప్రజలకు ఇంకా గ్రామ అభివృద్ధికి కావలసిన పథకాలు ఏమైనా వారికి అవసరం ఉండి కలెక్టరు కు నివేదిస్తారు.మొదటి రోజు గ్రామానికి చేరుకుని బసచేశారు. రెండవ రోజు గామముతో తిరిగి పాఠశాలలు,అంగన్ వాడి కేంద్రాలు,ప్రా థమిక ఆరోగ్యకేంద్రం పంచాయతి కార్యాలయలకు సందర్శించి గ్రామంలో నెలకొన్న సమస్యలు తెలుసుకుని అవసరమున్నా పనులను జిల్లా కలెక్టర్ కు నివేదింనున్నామని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఐఎఎస్ ఐపీఎస్ ఐఎఫ్ఎస్ ఐఎస్ ఎస్ ఐఆర్ఎస్ అధికారులతో పాటు స్థానిక మండల ఎంపీడీఓ మండల స్థాయి అధికారులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బహుజన్ సమాజ్ పార్టీలో చేరికలు



మంచిర్యాల ప్రతినిధి, నవంబర్ 1 (జనంసాక్షి): మంచిర్యాల జిల్లాలోని వివిధ నియోజకవర్గాలకు చెందిన పలువురు యువకులు బహుజన్ సమాజ్ పార్టీలో చేరారు. మంచిర్యాల జిల్లా కేంద్రం లోని చార్వాక ట్రస్ట్ ప్రాంగణం నందు జరిగిన సమావేశం లో. బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు కాదాసి రవీందర్ జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ పలువురు యువకులకు కండువా కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. అనంతరం 'కాదసి రవీందర్ మాట్లాడుతూ .... ఇంటింటికి బహుజన సమాజ్ పార్టీని తీసుకుపోతున్నామని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయబావుట ఎగురవేస్తామన్నారు .ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఇన్చార్జిలు దాగం శ్రీనివాస్ , నాగుల కిరణ్ బాబు, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్, జిల్లా నాయకులు బూడిద మల్లేష్, ఎన్ రెడ్డి తిరుపతి, మందమర్రి పట్టణ అధ్యక్షులు గాజుల శంకర్, గార్లు నూతన ఇంచార్జి నాగుల కిరణ్ బాబు ఆధ్వర్యంలో నూతనంగా పార్టీ లో చేరిన వారు బొల్లి నరేష్, లింగంపల్లి రాజేష్, గద్దం రాజన్న,తోటపల్లి రవి, చిలుముల గణేష్ పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్
- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



పెంబి, నవంబర్ 01, (జనంసాక్షి) : పెంబి మండలం నాగపూర్ గ్రామం లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పెంబి మండలం లోని నాగపూర్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ తో కలిసి ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాల న్నారు.అంతకుముందు సమీపంలో గల ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు మంచి విద్యను అందించాలని తెలిపారు. విద్యతో పాటు నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని చెప్పారు. ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశా రు.అంగన్వాడిలో చిన్నారులకు అన్ని వసతులు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమాలలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, తహసి ల్దార్ లక్ష్మణ్, ఎంపీడీవో రమేష్, ఇతర అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## హైవే పక్కన మృతి చెందిన ఆవు

### సిబ్బంది నిర్లక్ష్యంపై ప్రజల్లో ఆగ్రహం



నెరడిగొండ నవంబర్1 (జనంసాక్షి) : మండల పరిధిలో స్థానిక 44వ నంబర్ జాతీయ రహ దారి పక్కన రెండు రోజుల క్రితం ఒక ఆవు మృతి చెంది పడి ఉంది.కెఎన్ఆర్ హైవే నిర్వహణ సిబ్బంది ఇప్పటివరకు ఆ మృతదేహాన్ని తొలగించకపోవడంతో ఆ ప్రదేశమంతా దుర్గంధం వ్యాపి స్తోంది.ఈ దుర్వాసన కారణంగా వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు .ప్రజలు పలుమార్లు హైవే అధికారులకు, స్థానిక సంస్థ సిబ్బందికి సమాచారం ఇచ్చినప్పటికీ,ఎలాంటి చర్యలు తీసు కోకపోవడం పట్ల పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇది ప్రజా రోగ్యానికి ముప్పు కలిగించే విషయం. అధికారులు తక్షణమే స్పందించి ఆవు మృతదేహాన్ని తొలగించి ప్రదేశాన్ని శుభ్రపరచాలని స్థానికులు కోరుతున్నారు.

# చెకుముఖి సైన్స్ సంబరాలను జయప్రదం చేయండి

**జెవివి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొయ్యడ మల్లయ్య, గడ్డి శ్రీనివాస్**



**ములుగు ప్రతినిధి, నవంబర్ 01(జనంసాక్షి):** జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో శాస్త్రీయ పరిజ్ఞానం పెంపొందించడం కోసం ప్రతి సంవత్సరం నిర్వహించే చెకుముకి సైన్స్ సంబరాలని జయప్రదం చేయాలని గోడ పత్రికను జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి షెడ్యూల్డ్ కాస్ట్ ఆఫీసర్ కొమురయ్య చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం జన విజ్ఞాన వేదిక ములుగు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ, సమాజంలో మూఢకం మూఢనమ్మకాలను నిర్మించాలని ఉద్దేశంతో జన విజ్ఞాన వేదిక పనిచేస్తుందని ఈరోజు ప్రజల్లో విద్యార్థుల్లో శాస్త్ర విద్య అభివృద్ధి చేయాలని శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేయడం కోసం నిరంతరం శాస్త్రీయ దృక్పథంతో పనిచేస్తూ విద్యార్థుల్లో కూడా సైంటిఫిక్ టెంపర్ ను డెవలప్మెంట్ చేయడం కోసం చెకుముఖి టాలెంట్ టెస్ట్ 8,9,10 వ తరగతి విద్యార్థులకు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. చెకుముఖి సైన్స్ సంబరాల్లో భాగంగా పాఠశాల స్థాయి పోటీలు నవంబర్ ఏడో తారీఖున నిర్వహించడం జరుగుతుంది ఆయా పోటీలో ప్రతిభ కనబరిచిన వారికి 21వ తేదీన మండల స్థాయిలో నిర్వహించడం జరుగుతుంది. మండల స్థాయిలో కూడా ప్రత్యేక ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జిల్లాస్థాయి నవంబర్ 28 నిర్వహించడం జరుగుతుంది. జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను రాష్ట్ర స్థాయి డిసెంబర్ 12 నుండి 14 వరకు కరీంనగర్ పట్టణంలో చెకుముఖి సంబరాలకు ఎంపిక చేసి పంపించడం జరుగుతుంది. ఈ చెకుముఖి సంబరాల్లో భాగంగా విద్యార్థులకు తెలుగు ఇంగ్లీష్ భాషల్లో నిర్వహించడం జరుగుతుంది. కాబట్టి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులు అందరూ చెకుముకి సైన్స్ సంబరాల ను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో డిఇఓ సిద్దార్థ్ రెడ్డి, షెడ్యూల్డ్ కులాల సంక్షేమ అధికారి కొమురయ్య, జెవివి అధ్యక్షులు కొయ్యడ మల్లయ్య, ప్రధాన కార్య దర్శి గడ్డి శ్రీనివాస్, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ లు అర్షం రాజు, సాంబయ్య డిసిఇబి సెక్రటరీ సూర్యనారాయణ, అన్ని మండలాల ఎంఈఓ లు తిరుపతి, మేనక ప్రభాకర్, విద్యాసాగర్, వెంకటేశ్వర్లు, సాంబశివరావు, దివాకర్, సోమారెడ్డి, హెడ్మాస్టర్ లు లక్ష్మారెడ్డి, హేమలత, నందకిషోర్, జెవివి బాద్యులు, నర్సింగ్ ప్రవీణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిల్లాలో బాల బాలికలకు అవగాహన కార్యక్రమాలు

**జిల్లా సంక్షేమ అధికారి జి.మల్లేశ్వరి**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ఆదేశాల మేరకు బాల బాలికలకు జిల్లాలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చాలని జిల్లా సంక్షేమ అధికారి జి.మల్లేశ్వరి అన్నారు. శనివారం జయశంకర్ భూపాల పల్లి జిల్లాకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నవంబర్ 1 నుండి డిసెంబరు ఒకటి వరకు నెల రోజులపాటు అవగా హన కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు. బాల బాలికలకు బాల్యవివాహాలు, బాల కార్మికులు, బేటి బచావో బేటి పడావో వంటి కార్యక్రమాల పైన నెల రోజులు జిల్లాలోని ప్రతి గ్రామం, మండలంలో అవగాహన కార్యక్రమాలను పాఠశాల, కళాశాలలో నిర్వహిం చాలని ఆ శాఖ పరిధిలో పనిచేస్తున్న డిసిపియు, సఖి, మహిళా సాధికారికత కేంద్రం విభాగాల సమన్వయంతో నిర్వహించాలని తెలిపారు. బాల్య వివాహారహిత జిల్లాగా రూపుదిద్దడమే ధ్యేయంగా అన్ని విభాగాలు కలిసి పనిచేయాలని తెలియజేశారు. ఈ సమావేశంలో అనూష, గాయత్రి, కళావతి, మమత, తిరుపతి, సోషల్ కుమార్, ప్రవీణ్, రామ్ చరణ్, సాయిరాం, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా కొనసాగుతున్న సహాయక చర్యలు

- **వరద నష్టం కలిగిన పలు కాలనీలో ఫైర్ ఇంజన్ల ద్వారా బురద మట్టి తొలగింపు**




**హనుమకొండ ప్రతినిధి నవంబర్ 1 (జనంసాక్షి) :** హనుమకొండ భారీ వరదల తో ముం పునకు గురైన పలు కాలనీలో పేరుకుపో యిన బురద మట్టిని తొలగించేం దుకు హనుమ కొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశాల మేరకు ముమ్మరంగా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. శని వారం ఉదయం నుండి హనుమకొండ పరిధిలోని సమ్మయ్య నగర్, అమరావతి నగర్, జవహర్ నగర్, గోపాలపూర్, ఇతర కాలనీల్లో ఆరు ఫైర్ ఇంజన్ల ద్వారా బురద మట్టిని అగ్నిమాపక శాఖ సిబ్బంది తొలగిస్తున్నారు. వరద ముంపు కారణంగా ఆయా కాలనీల్లో ఇండ్లు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, రోడ్లపై బురద మట్టి పేరుకుపోయి ఉండగా ఫైర్ ఇంజన్లను తెప్పించి శుభ్రం చేయిస్తున్నారు. హనుమకొండ జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో 30 మంది అగ్నిమాపక సిబ్బంది ఈ సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆయా కాలనీల్లో కొనసాగుతున్న సహాయక చర్యలను గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కాజీపేట డివిజన్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, హనుమకొండ తహసిల్దార్ రవీందర్ రెడ్డి, ఇతర అధికారులు పర్యవేక్షిస్తున్నారు. హనుమకొండ, పరకాల, వరంగల్ ల నుండి ఆరు ఫైరింజన్లతో సహాయక చర్యలను చేపడుతున్నారు. ఫైర్ ఇంజన్ల నుండి నీటి ప్రెషర్ తో బురద మట్టి తొలగింపు చర్యలతో ముంపు బాధిత కాలనీల ప్రజలకు ఊరట లభిస్తుంది.

## సదరం శిబిరాన్ని పారదర్శకంగా నిర్వహించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య**



**మంచిర్యాల ప్రతినిధి, నవంబర్ 1 (జనంసాక్షి):** దివ్యాంగుల నూ తన ధ్రువపత్రాలు, పునరుద్ధరణ ప్రక్రియ పారదర్శకంగా నిర్వ హించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య అన్నారు. శనివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆ సుపత్రిలో కొనసాగుతున్న సదరం శిబిరాన్ని జిల్లా గ్రామీణ అభి వృద్ధి అధికారి కిషన్, ఆర్. ఎం. ఓ. డా. సుధీర్ లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడు తూ ఈ నెల 1,3,4,6,7, 10, 11, 12, 13, 14 తేదీలలో లోకో మోటార్/ఆర్థో, 17, 18 తేదీలలో వినికిడి లోపం సంబం ధించి ప్రతిరోజు 75 మందికి వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతు ందని తెలిపారు. గతంలో మీ- సేవ కేంద్రాలలో అక్టోబర్ 20వ తేదీ వరకు నూతనంగా నమోదు చేసుకున్న లోకో మోటార్/ఆర్థో, వినికిడి లోపం అభ్యర్థులు సంబంధిత పత్రాలతో సకాలంలో హాజరు కావాలని తెలిపారు. ఉదయం, మధ్యాహ్నం బదిలీలలో శిబిరాలను నిర్వహించాలని, క్యాంపు నిర్వహణకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని తెలిపారు. అర్హులైన దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## డీఈఓ వాసంతి పై విచారణ జరిపించాలి

**టిపిటిఎఫ్ డిమాండ్**



**శాయంపేట, నవంబర్ 1 (జనంసాక్షి):** అవినీతి అక్రమాల ఫిర్యాదు మేరకు బదిలీ అయిన హన్మకొండ జిల్లా విద్యాశాఖ అది కారిడి వాసంతి పై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని, తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా శాఖ తరపున డిమాండ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు చంద్రగిరి సునీల్ కుమార్ మాట్లా డుతూ, గత ఎన్నో సంవత్సరాలుగా అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వాసంతి పై బదిలీ వేటు వేయడం హర్షనీయమని అన్నారు. అంతేకాకుండా ఎన్నోసార్లు ప్రైవేట్ యా జమాన్యాలపై సమస్యలపై చర్యలు తీసుకోకుండా, వారికి అండగా ఉంటూ, కనీసం ఈ ఒక్క రోజు కూడా విద్యాసంస్థలపై తనిఖీలు చేయకుండా, రెండో శనివారం, ఆదివారం సెలవు దినాల్లో కూడా పనిచేస్తున్న పాఠశాలలపై,పని చేయించుకుంటున్న యాజమా న్యాలపై చర్యలు తీసుకోవాలని ఎన్ని సార్లు మెమోరా ండం ఇచ్చిన కనీసం ఎలాంటి స్పందన లేదన్నారు, ప్రవేట్ టీచర్లకు పిఎఫ్, ఈపీఎఫ్, 12 నెలల జీతం,ఎలాంటి షోకాజ్ నోటీసు లేకుండా ఉద్యోగం నుంచి తొలగించినా, ఇలాంటి సమస్యలను స్థానిక ఎంఈఓ ల ద్వారా, డీఈవో దృష్టికి తీసుకెళ్లిన కూడా, ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేసారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రిపై నిరసన వ్యక్తం చేస్తూ తాసిల్దార్‌కు వినతి పత్రం అందజేత



**సారంగాపూర్ నవంబర్ 1 (జనంసాక్షి):** జిల్లా సారంగాపూర్ మండలంలో రాజకీయ నాయకులు మరియు కార్యకర్తలు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "పాకిస్తాన్ భారత్‌పై దాడి చేసినా భారత్ ప్రతిస్పందించలేదు" అనే వ్యాఖ్యలు భారత దేశ గౌర వాన్ని అవమానపరిచే విధంగా ఉన్నాయని, సైనికుల త్యాగాలను అపహాస్యం చేసేలా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో నేతలు కలిసి తహసీల్దార్‌ను కలసి వినతిపత్రం సమర్పించారు. ఈ వ్యాఖ్యలు దేశ సైన్యాన్ని అవమానపరిచే విధంగా ఉన్నాయని, సీఎం ప్రజల ముందుకు వచ్చి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అయిండ్ల మధు, శేఖర్ గౌడ్, రాథోడ్ శివరాం, గోకుల్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ, "దేశ భద్రత కోసం ప్రాణత్యాగం చేసిన జవాన్ల గౌరవాన్ని కాపాడటం ప్రతి భారతీయుడి బాధ్యత. ముఖ్యమంత్రి వ్యాఖ్యలు బాధాకరం" అని పేర్కొన్నారు.

## పరారీలో ఉన్న గుత్తేదారు అరెస్టు

**బోథ్, నవంబర్ 01 (జనంసాక్షి):** ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండల పోలీస్ స్టేషన్ నుండి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపడుతున్న గుత్తేదారు సత్యనారా యణ రెండు రోజుల క్రితం లబ్ధిదారుని దీక్ష భర్త మారుతిని డబ్బులు చెల్లిం చాలని నడిరోడ్డుపై చేతులు కట్టేసిన ఘటనలో అరెస్టు అయిన గుత్తేదారు పోలీసుల కళ్లుగప్పి పోలీస్ స్టేషన్ వెనకనుండి గురువారం రాత్రి పరారై య్యాడు. మహారాష్ట్ర వైపు వెళ్లిన నిందితుడిని తిరిగి సోనాల వైపు వస్తుండగా సమాచారం మేరకు ఘనపూర్ చెక్ పోస్ట్ వద్ద పట్టుకున్నట్లు ఎస్సై శ్రీ సాయి తెలిపారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

## ముఖ్యమంత్రి మాటలను తీవ్రంగా ఖండిస్తున్నాం

**బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మేడిసమ్మరాజు**



**నిర్మల్ రూరల్, నవంబర్ 1 (జనంసాక్షి):** భారతదేశ గౌరవాన్ని అవమానపరి చేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండి స్తున్నామని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మెడిసిమ్మరాజు అన్నారు. పాకిస్తాన్ భారత్ పై దాడి చేసిన,భారత్ ప్రతిస్పందించలేదని ముఖ్యమంత్రి అనడం సరికాదని,దేశ గౌరవాన్ని అప్రతిష్ట పాలు చేసే విధంగా ముఖ్యమంత్రి మాటలు ఉన్నాయని,మన సైనికుల త్యాగాన్ని అపహాస్యం చేసే విధంగా ఉన్నాయని అన్నారు. ముఖ్యమంత్రి మాటలకు నిరసనగా స్థానిక ఆర్డిఓ కా ర్యాలయంలో బిజెపి నాయకులు శనివారం వినతి పత్రాన్ని అందించారు . ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆడెపు సుధాకర్,సాదం అరవింద్, ఆకుల కార్తీక్,కొండా జి శ్రావణ్,ఒడిసెల అర్జున్,ఎడిపల్లి నరేందర్, పాల్గొన్నారు.

## మర్డర్ కేసులో నలుగురి అరెస్ట్

**వరంగల్ ఈస్ట్ ,నవంబర్ 01 (జనంసాక్షి) :** ఖిలా వరంగల్ తూర్పు కోట లో ఇటీవల సంగరబోయిన సాయి మర్డర్ కేసు లోని నేరస్తులను శనివారం వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని మిల్స్ కాలనీ పోలీసులు అరెస్టు చేసి కోర్టుల హాజరు పరిచారు. ఈ మేరకు మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పోలీసులు తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో బోళ్ల రాజేష్, బంగారు వినీత్, బంగారు నవీన్, బంగారు రాజులు ఉన్నారు. వీరందరినీ చింతల్ గ్రౌండ్లో అరెస్టు చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు.

# అర్పితను ఆశీర్వదించిన మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్



ఆత్మకూరు, నవంబర్ 1 (జనం సాక్షి):ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన బయ్య శిరీష-రామకృష్ణ ముదిరాజుల కూతురు అర్పిత ముదిరాజ్ నూతన ఫల పుష్పాలంకర కార్యక్రమం ఆత్మకూరు మండల కేంద్రంలోని వారి నివాసంలో కుటుంబ సభ్యుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుల బంధువు కుటుంబ సభ్యులు %౽% మెపా మెపా " ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ తెలంగాణ" వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ ముఖ్యఅతిథిగా హాజరై అర్పిత ముదిరాజ్ ను దీవించి ఆశీర్వదించారు. అనంతరం పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజుల శుభకార్యాలలో కుటుంబ సభ్యులందరి పాల్గొని పెద్దమ్మ తల్లి దీవెనలు తీసుకోవాలని ఈ సందర్భంగా విచ్చేసిన కుల బంధువులతో మాట్లాడి సంస్కృతి సాంప్రదాయాలు పెంపొందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మెపా నాయకులతోపాటు కుటుంబ సభ్యులు చెలకలపల్లి రజిత, పిట్టల రమ, రాజు,సుధ,పులి స్వామి,శ్రావణి,రమ,అల్లే కొమురయ్య,రాణి,శ్రీనివాస్, సురేష్, పులి రాజు లతో పాటు వివిధ గ్రామాల బంధువులు పాల్గొన్నారు.

## మోంథా తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన ముదిరాజులను ప్రభుత్వం ఆదుకుంటుందని ఎమ్మెల్యే హామీ



పర్వతగిరి నవంబర్ 01 (జనం సాక్షి)వరంగల్ జిల్లా, పర్వతగిరి మండలంలోని ముదిరాజులకు మోంథా తుఫాన్ తీవ్ర ఆర్థిక నష్టం కలిగించింది. చెరువుల్లో చేపలు నష్టపోవడంతో పాటు, జాలీలు వరద నీటిలో కొట్టుకుపోయి పెద్ద నష్టం వాటిల్లిందని మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రావుల రాజు శనివారం ఎమ్మెల్యే నాగరాజు దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, పర్వతగిరి మండలంలోని అన్ని గ్రామాల్లో ముదిరాజులకు జరిగిన నష్టాన్ని అధికారుల ద్వారా అంచనా వేసి, మత్స్యశాఖ ద్వారా తగిన నష్టపరిహారం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు. తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన ప్రతి కుటుంబానికి సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## దాతల చేయూత కోసం ఎదురుచూస్తున్న చిన్నారి బ్రెయిన్ ట్యూమర్‌తో చావు బతుకుల్లో చిన్నారి చిన్మయ



కడెం: నవంబర్ 1(జనం సాక్షి) నిర్మల్ జిల్లా కడెం మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన సొడరవు నరేష్ బికవిత దంపతులకు లకు ఇద్దరు పిల్లలు,వీరిది నిరుపేద కుటుంబం కావడంతో బ్రతుకుదెరువు కోసం ముంబయి వెళ్లి నరేష్ రోజు వారి కూలి పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఇంతలోనే ఆ కుటుంబాన్ని ఒక్కసారిగా చీకటి కమ్మేసింది. ఏడు సంవత్సరాలు ఉన్న పెద్ద పాపకి అనారోగ్యం ఎదురైంది అల్లారు ముద్దుగా పెరిగే ఆడుతూ పాడుతూ ఉన్న పాప ఒక్కసారిగా అనారోగ్యం పాలవడం, చికిత్సకు 12 లక్షలకు పైగా ఖర్చు అవుతుందని తెలియడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తూ దాతల చేయూత కోసం ఎదురుచూస్తున్నారు. వివరాల్లోకి వెళితే నరేష్ పెద్ద కూతురు చిన్మయి బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో బాధపడుతూ హైదరాబాదులోని రెయిన్బో హాస్పిటల్ లో చికిత్స పొందుతుంది వ్యాధి నయం కావడం కోసం సుమారుగా 12 లక్షల వరకు ఖర్చు అవుతుందని డాక్టర్లు తెలపడంతో నరేష్ కుటుంబం దాతల సహాయం కోసం ఎదురుచూస్తుంది చిన్నారి ఆరోగ్యం మెరుగుపరడానికి, ప్రాణాలు కాపాడడానికి దాతలు ముందుకు వచ్చి వారికి సాయం అందించాలని కోరుతున్నారు. దాతలు ఎవరైనా ఆర్థిక సాయం చేయదలచిన వారు 9493749430 నంబర్ కి ఫోన్ పే లేదా గూగుల్ పే చేయగలరు అని వారు కోరుతున్నారు.

# ఇండ్లు లేని నిరుపేద మహిళల ఆవేదన స్థానిక ఎమ్మెల్యేకు పట్టదా



తొర్రూరు, నవంబర్ 01 (జనం సాక్షి) : గత 6 నెలలుగా సిపిఎం పార్టీ తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో ఇండ్లు లేని నిరుపేద మహిళలు నిరసన తెలుపుతుంటే పేద మహిళల ఆవేదన స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి పట్టదా....? దోచుకోవడానికి దాచుకోవడానికి రాలేదు సేవ చేయడానికి మాత్రమే వచ్చానని చెప్పిన మాటలు నీటి మూటలేనా...? అని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి జిల్లా కమిటీ సభ్యులు ఎండి యాకూబ్ ప్రశ్నించారు. శనివారం స్థానిక పట్టణ కేంద్రంలోని గోపాల గిరి రోడ్డులోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంచాలని సిపిఎం పార్టీ తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో ఇల్లు లేని నిరుపేద మహిళలు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పార్టీ పట్టణ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎండి యాకూబ్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నిర్మాణాలు పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు గత ప్రభుత్వ%శ% పంచకుండా ఇల్లు లేని నిరుపేదలను మోసం చేసిందని వారిని చిత్తుచిత్తుగా ఓడించి పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యేగా యశస్విని రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిస్తే ఎమ్మెల్యేగా గద్దెనెక్కి రెండు సంవత్సరాలు కావస్తున్న నేటికీ ఇండ్లు పంచకుండా కాలయాపన చేయడమేంటని అన్నారు. ఎమ్మెల్యేగా గెలిపించేదాకా నేను మహిళను మహిళల పట్ల అంకితభావంతో ఉంటా మహిళల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని చెప్పిన మాటలు నీటి మూటలేనా అని విమర్శించారు. దాచుకోవడానికి దోచుకోవడానికి నేను రాలేదు ప్రజలకు సేవ చేయడానికి వచ్చానని మైకు ముందు మాటలు మాట్లాడుతూ ఉన్నారు తప్ప తొర్రూరు మండల కేంద్రంలో ఏం అభివృద్ధి పనులు చేశారో చెప్పాలని సవాల్ విసిరారు. సేవ చేస్తారని సంకల్పంతో మాత్రమే ఎమ్మెల్యేగా గెలిపించడం జరిగిందని మహిళలు ఆరు నెలలుగా నిరసనలు ధర్నాలు వినతి పత్రాలు సమర్పిస్తున్న కూడా ప్రభుత్వానికి స్థానిక ఎమ్మెల్యేకు చెవు మీద పేర్లు పారినట్టుగా కూడా లేదా అని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ఇండ్లు పంచాలని నిరసన చేస్తున్న మహిళల వద్దకు వచ్చి స్థానిక ఎమ్మెల్యే హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఇల్లు లేని నిరుపేద మహిళలతో కలిసి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించడానికి వెనుకాడబోమని హెచ్చరించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాటానికి నెల్లికుదురు మండలం సిఐటియు కార్యదర్శి పెరుమాండ్ల బాబు గౌడ్ సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు దొనుక దర్గయ్య, జమ్ముల శ్రీనివాస్, నాయకులు తిమ్మిడి రవి, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు ఎండి అమీర్, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాట కమిటీ లీడర్లు శోభ, వరలక్ష్మి, భవాని, షమీనా, అమీనా, అరుణ, రేణుక, నాగమణి, రాధా, గద్దల సాయిలు, మంజుల, నరేష్, అఖిల్, భరత్, సభ్యులు రేపూరి శీను, పల్లె పద్మ, రమణమ్మ, పుల్లయ్య, చారి, తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు భవనానికి వర్చువల్‌గా శంకుస్థాపన

**ప్రతి పౌరుడికి న్యాయం అందించడమే లక్ష్యం**

**తెలంగాణ రాష్ట్ర హైకోర్ట్ చీఫ్ జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్**



ములుగు ప్రతినిధి,నవంబర్ 01(జనంసాక్షి).రాజ్యాంగంలోని 21 వ అధికరణం ప్రకారం ప్రతి పౌరుడికి న్యాయం అందించడమే లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర హైకోర్ట్ చీఫ్ జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ అన్నారు. ములుగు జిల్లా లో నిర్మించ తలపెట్టిన 10 ం 2 కోర్ట్ భవనానికి శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వర్చువల్ గా వారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాన్ని ఉద్దేశించి చీఫ్ జస్టిస్ ప్రసంగించారు. పౌరిడి ప్రాథమిక హక్కుల పరిరక్షణే ధ్యేయం కావాలని వారు పేర్కొన్నారు. వ్యవస్థలోని అన్ని వర్గాల సహకారం, వనరుల లభ్యత న్యాయ వ్యవస్థకు ఉందని వారు తెలిపారు. గట్టమ్మ దగ్గర కోర్టు భవన నిర్మాణ భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ హై కోర్ట్ జస్టిస్ ఈవి వేణుగోపాల్, జస్టిస్ ఎన్ రాజేశ్వర్ రావు హాజరైయారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్వీ పి సూర్య చంద్ర కళా అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ లు హై కోర్ట్ న్యాయమూర్తులకు స్వాగతం పలికారు. సర్వమత ప్రార్థనలు నిర్వహించిన అనంతరం పునాది రాయి వేసి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. జస్టిస్ ఈవి వేణుగోపాల్ మాట్లాడుతూ జిల్లాకు న్యాయస్థాన భవన సముదాయం మంజూరు కావడం ఆనందించదగిన విషయం అన్నారు. కొత్త కోర్టు ఏర్పాటు అనేది సిబ్బందికి, న్యాయవాదులకు మరియు కక్షిదారులకు ఎంతో ఉపయోగకరం అన్నారు. చారిత్రక నేపథ్యం వున్న ములుగు జిల్లాలో కోర్టు ఏర్పాటుతో నేరాలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉంటుందని జస్టిస్ తెలిపారు. జస్టిస్ ఎన్ రాజేశ్వర్ రావు మాట్లాడుతూ కోర్టు భవనాలు న్యాయ దేవాలయాలు అన్నారు. కేసుల్లోని ఇరువర్గాలకు న్యాయం జరిగే విధంగా న్యాయవ్యవస్థ పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఎస్పీ శబరీష్, సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి టి కన్నయ్య లాల్, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వేణుగోపాల చారి, గవర్నమెంట్ ప్లీడర్ డి రాంసింగ్, ప్రధాన కార్యదర్శి రంగోజు బిక్షపతి, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఆర్డీవో వెంకటేష్, జిల్లా అధికారులు, న్యాయవాదులు, పోలీస్ అధికారులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి 2 లక్షల 50 వేల సీఎంఆర్ఎఫ్ అందజేత



కాటారం నవంబర్ 1 (జనం సాక్షి ): తెలంగాణ రాష్ట్ర ఐటి పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గం కాటారం మండలంలోని శంకరంపల్లి గ్రామపంచాయతీకి చెందిన బానోత్ సమ్మక్క గారికి రూ 2,50,000 మంజూరు చేసి ఇప్పించారు. మంథని నియోజకవర్గంలోని కాటారం మండలంలోని శంకరంపల్లి చెందిన బానోత్ సమ్మక్క అనారోగ్య వైద్య చికిత్సకు సంబంధించిన నిమ్స్ ఆసుపత్రి లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు తెలుపగా వెంటన సీఎంఆర్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్త%శ% వీరికి 2లక్షల50 వేల మంజూరు చేయించి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది. 2 లక్షల 50 వేల మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబు కు. వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# రైస్ మిల్లులో జరిగిన కుంభకోణంపై జిల్లాలో సర్వత్రా చర్చ

యజమానికే చెల్లిందని ఇతరులు ఎవరు అక్కడ నిర్మాణం చేపట్టిన ఎలాంటి అనుమతులు వచ్చేవి కావని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఆ ఓసిపి మట్టి గుట్ట అతి సమీపంలోనే సుమారు 10 కోట్ల రూపాయలతో రైస్ మిల్ నిర్మాణం చేశారు. సుముఖ ఆగ్రో ఇండస్ట్రియల్ రైస్ మిల్లును నిర్మాణం చేపట్టిన అనతి కాలంలోనే ఆ మిల్లుకు సివిల్ సప్లై అధికారులు సిఎంఆర్ కోసం ధాన్యం పంపించారు.

**ఇక్కడ అన్నీ అవినీతి అక్రమాలే!**

రైతులు లేకున్నా రైతులు ఉన్నట్టు ధాన్యం పండకున్న పండినట్లు రైస్ మిల్లులకు తరలించకుండా తరలించినట్లు బిల్లులు మాత్రం బినామీ ఖాతాల్లో జమ ఆ వెంటనే సంబంధిత రైస్ మిల్లు యజమాని అకౌంటు లోకి ట్రాన్స్ఫర్ లు

**అధికారుల సహకారంతో 1.39 కోట్ల అవినీతి.**

రామారావు పేట సుముఖ ఆగ్రో ఇండస్ట్రియల్ రైస్ మిల్లులో 2024-25 యాసంగి పంటలో సంబంధిత రైస్ మిల్లు యజమాని 1. 39 కోట్ల అవినీతికి పాల్పడ్డాడని మంచిర్యాల సివిల్ సప్లై డిస్ట్రిక్ మేనేజర్ ఫిర్యాదు చేశారు.రైస్ మిల్లు బంధువులకు పొలం ఉన్నట్లు 740 ఎకరాల్లో 6322 క్వింటాళ్ల దాన్యాన్యం పండినట్లు ఆ పంటను ధాన్యం కాంట్రాక్టర్ ద్వారా సుముఖ ఆగ్రో ఇండస్ట్రియల్ రైస్ మిల్లుకు తరలించినట్లు ఆ మండలానికి సంబంధించిన వ్యవసాయ అధికారులు పూర్తిస్థాయి సహకారం మేరకు ఆ మిల్లు యజమాని బంధువుల పేరు మీద వరి ధాన్యం చెక్కులు పంపిణీ కావడం ఆ వేను వెంటనే ఆ చెక్కుల యొక్క నగదు మిల్లు యజమాని తాటిపల్లి శ్రీనివాస్ కి బదిలీ చేసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. మిల్లు యజమాని కొనుగోలు కేంద్రం ఇన్చార్జి %ఙజమీ% కౌంటర ఇంచార్జ్ సైతం అతని కనుసన్నల్లోనే నడుచుకున్నట్లు తెలుస్తుంది.

ఇంత తతంగం జరిగిన ఇక్కడ ఉన్న స్థానిక జిల్లా అధికారులు జరిగిన అవినీతిని ఎందుకు కనుగొనలేకపోయారు. అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగిలింది. ఈ అవినీతి అక్రమాలను దగ్గర నుండి కనిపెట్టిన కొంతమంది స్థానిక యువకులు పూర్తిస్థాయిలో ఆధారాలతో కూడిన అంశాలను కొత్తగా వచ్చిన పౌరసరఫరాల కమిషనర్ రవీంద్ర కు పంపినట్లు సమాచారం.సివిల్ సప్లై కమిషనర్ ఆదేశాల మేరకే ఈ అవినీతి గుట్టు రట్టు అయిందని తెలుస్తుంది. సివిల్ సప్లై కమిషనర్ బాధ్యతలు స్వీకరించిన అతి తక్కువ సమయంలో కోటిన్నర రూపాయల అవినీతి మోసాన్ని బయటపెట్టారని ప్రశంసిస్తున్నారు. సివిల్ సప్లై కమిషనర్ ఆదేశాల మేరకు విజిలెన్స్ అధికారులు రంగంలో దిగి జరిగిన తతంగాన్ని పూర్తిస్థాయిలో విచారణ చేయడంతో కోటి 39 లక్షల అవినీతి బయటికి వచ్చింది. చెన్నూరులో సైతం ఇలాంటి ఘటనలు జరిగిందనేది సమాచారం. ట్రేడింగ్ కు సంబంధించి మొత్తానికి సంబంధించి పూర్తిస్థాయిలో విచారణ చేపడితే మరింత అవినీతి అక్రమాలు బయటపడే అవకాశాలు ఉన్నాయని చర్చ కొనసాగుతుంది.

**రైస్ మిల్ యజమాని రేషన్ డీలర్ షిప్ రద్దు**

మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం లోని నర్సింగాపూర్ గ్రామ రేషన్ డీలర్ గా కొనసాగుతున్న తాటిపల్లి శ్రీనివాస్ రేషన్ డీలర్ షిప్ ను రద్దు చేస్తున్నట్లు మంచిర్యాల ఆర్డీవో శ్రీనివాసరావు తెలిపారు. తాటిపల్లి శ్రీనివాస్ రామారావు పేటలో ఒక బాయిల్డ్ రైస్ మిల్లుకు యజమానిగా ఉంటూ రేషన్ షాప్ డీలర్ గా కొనసాగుతున్నారు. తాటిపల్లి శ్రీనివాస్ నిర్వహిస్తున్న సుముఖ ఆగ్రో ఇండస్ట్రియల్ రైస్ మిల్లు లో అక్రమాలు బయటపడడంతో విచారణ చేపట్టిన అధికారులు పోలీస్ స్టేషన్లో తాటిపల్లి శ్రీనివాస్, అతని కుటుంబ సభ్యులపై కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో నర్సింగపురం రేషన్ షాప్ డీలర్ గా కొనసాగుతున్న శ్రీనివాసును జిల్లా అడిషనల్ కలెక్టర్ ఆదేశాల మేరకు రేషన్ డీలర్ రద్దు చేస్తున్నట్లు ఆర్డిఓ తెలిపారు .నర్సింగపురం రేషన్ షాపును తాత్కాలికంగా ఇతరులకు కేటాయించి లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

# సిర్పూర్ నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి కృషి

కోసం రు.3 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే రు.2 ఒట్లతో సర్ సిల్క్ చౌరస్తా నుంచి దాద్ నగర్ వరకు సిసి రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. అలాగే శివాజీ చౌరస్తా (లారీ చౌరస్తా నుంచి) శ్రీరామ్ నగర్ వరకు రోడ్డు అభివృద్ధికి రు.1.50 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. ఆదర్శనగర్ లోని పార్కు (క్రీడస్థలం) అభివృద్ధికి రు.1 కోటి ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే మండలంలోని పగల గ్రామంలోని మైనార్టీ కళాశాల వరకు సిసి రోడ్ అభివృద్ధి కోసం రు.1.50 కోట్లు ఖర్చు పెడుతున్నట్లు తెలిపారు. పట్టణంలోని కాపు వాడలో మురికి కాలువనిర్మాణానికి రు.1.70 కోట్లు వెచ్చిస్తున్నట్లు వివరించారు. అలాగే మున్సిపాలిటీలోని 30 వార్డులలో సిసి రోడ్లు, మురికి కాలువల అభివృద్ధి కోసం మరో రు.4 కోట్లు ఖర్చు పెడుతున్నట్లు తెలిపారు. అలాగే నియోజకవర్గంలోని రహదారుల అభివృద్ధి కోసం నేషనల్ హైవే పథకం వలే రోడ్ల విస్తరణ చేపడుతున్న తెలిపారు. దీనికి సంబంధించి ప్రభుత్వం 40 శాతం నిధులు , బ్యాంకుల ద్వారా మరో 60 శాతం నిధులు మంజూరు చేసే విధంగా ప్రణాళికలు తయారు చేస్తున్నట్లు పేర్కొన్నారు. కాగజ్నగర్ ఎక్స్ రోడ్ నుంచి సిర్పూర్ టి మండల కేంద్రం వరకు 29 కిలోమీటర్లు, అలాగే సిర్పూర్ టి మండల కేంద్రం నుంచి జక్కాపూర్ గ్రామ వరకు11 కిలోమీటర్లు రోడ్లు వేస్తున్నట్లు తెలిపారు. అలాగే దహేగాం మండల కేంద్రం నుంచి కలవాడ గ్రామ వరకు 15 కిలోమీటర్లు పొడవు రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు ( డి పి ఆర్) తయారు చేస్తున్నట్లు వివరించారు. అలాగే వీటితో మరికొన్ని రోడ్లు కూడా ప్రతిపాదనలో ఉన్నట్లు వివరించారు. కౌటాల మండలం తలోడి గ్రామం నుంచి బెజ్జూర్ మండలం సలుగు పల్లి వరకు రు.25 కోట్లతో డబుల్ రోడ్డు నిర్మాణం చేపడుతున్న వివరించారు. పట్టణంలోని ఎల్ల గౌడ్ తోటలో గల ప్రాంతీయ వైద్యశాల (ఏరియా హాస్పిటల్) లను ప్రస్తుతం ఉన్న 30 బెడ్స్ హాస్పిటల్ ను 100,పడకల ఆస్పత్రిగా మార్చేందుకు రు.18.50 కోట్లు మంజూనాట్లు తెలిపారు. వారం రోజుల్లో పనులు ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు వివరించారు. సిర్పూర్ పేపర్ మిల్లులో ఎన్నికలు జరిపించాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ కార్యదర్శిని కోరగా డిసెంబర్ నాటికి ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. అలాగే పట్టణంలోని ఈఎస్ఐ ఆస్పత్రి అభివృద్ధికి ప్రతిపాదనలు తయారుచేసి కేంద్రానికి తెలిపారు. త్వరలోనే కేంద్ర ప్రభుత్వం సైతం చేయించేందుకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం, సిర్పూర్ నియోజకవర్గ ఇన్చార్జి వీరభద్ర చారి, పట్టణ అధ్యక్షులు శివకుమార్ నాయర్, మాజీ కౌన్సిలర్ బాల్కు శ్యామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పౌరుడికి న్యాయం అందించడమే లక్ష్యం

పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఎస్పీ శబరీష్, సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి టి కన్నయ్య లాల్, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వేణుగోపాల చారి, గవర్నమెంట్ ప్లీడర్ డి రాంసింగ్, ప్రధాన కార్యదర్శి రంగోజు బిక్షపతి, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఆర్డీవో వెంకటేష్, జిల్లా అధికారులు, న్యాయవాదులు, పోలీస్ అధికారులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ స్టడీ మెటీరియల్స్ ఉచిత పంపిణీ

**మరిపెడ నవంబర్ 1 ( జనంసాక్షి) :** మిషన్ విద్య విజ్ఞాన్ సేవ కార్యక్రమంలో భాగంగా, నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిపెడ మోడల్ స్కూల్లో 8వ తరగతి విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ పరీక్షా స్టడీ మెటీరియల్స్ ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మొహమ్మద్ అక్తరుజమాన్ మాట్లాడుతూ, గవర్నమెంట్ విద్యార్థుల భవిష్యత్ సాధనలో భాగస్వామ్యమవుతూ, విద్యారంగ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎన్ఎఫ్హెచ్సి ఫౌండేషన్ సేవ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అని తెలిపారు. విద్యార్థులు తమ భవిష్యత్ లక్ష్యాల సాధనలో కెరీర్ గైడెన్స్ కోసం ఎన్ఎఫ్హెచ్సి ఫౌండేషన్ వాట్సాప్ నంబర్ 78927 82387 ద్వారా సంప్రదించవచ్చని ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, శాస్త్రవేత్త మోహన్ జయకృష్ణ తెలియజేసారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు జానకిరాములు, మణిత,నాగరాజు, శైలజ పాల్గొన్నారు.




# పత్తి మిల్లుల ఇష్టారాజ్యం

**నెక్కొండ, నవంబర్ 1 (జనం సాక్షి) :** నెక్కొండ మండల కేంద్రంలోని పత్తి మిల్లులదే ఇష్టరాజ్యం రాజ్యాంగ నడుస్తున్నది. పత్తి మిల్లుకు లోడేసుకుని పోవడానికి సరిగా రోడ్డు మార్గం లేకుండా, గుంతలు గుంతలు ఏర్పాటు చేసిన రోడ్డు అతుకుల బొంత లేక సద్దుకపోవడమే మిల్లుకు పర్మిషన్ ఇచ్చే ప్రభుత్వ అధికారులు రైతులు పడుతున్న ఇబ్బంది పట్టించుకోరా పత్తి రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దుర్ధ పత్తి మిల్లు కు విద్యుత్ పర్మిషన్ ఉందా ఉన్నట్టేనా అని రైతులు అనుకుంటున్నారు. ఈసారైనా ప్రభుత్వం సిసిఐ అధికారులు రైతులకు న్యాయం జరిగే విధంగా చూడాలని దళారీ వ్యవస్థకు మద్దతు ఇవ్వకుండా రైతులకు న్యాయం చేకూర్చే విధానం చేపట్టాలని రైతులు కోరుతున్నారు.



# వానొచ్చే.. విషాదం మిగిలే



**నేలకు ఒరిగిన వరి పంట**

**ఆందోళనలో అన్నదాత**

**నెక్కొండ, నవంబర్ 1 (జనం సాక్షి) :** నెక్కొండ మండల కేంద్రంలోని అకాల టేకులకుంట తండా పరిధిలోని అకాల వర్షానికి అన్నదాత ఆగమైపోయారు, వేల ఎకరాల్లో వరి పంట నీలవరిగింది, ఆరు మాసాలు కష్టపడి పండించిన పంట చేతికి వచ్చే సమయానికి అకాల వర్షానికి నేలమట్టం అయిపోయిందని రైతుల గోస ఎవరికి చెప్పుకోవాలని దీనస్థితిలో ఉన్నారు. ప్రభుత్వమే దిక్కు అని అధికారులవైపు ఎదురుచూస్తున్నారు. తమ పంటకు ఎకరానికి 50వేల రూపాయలు నష్టపరిహారాన్ని అందించి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

**కోతకు గురైన రోడ్డు**

భారీ వర్షానికి నెక్కొండ -గూడూరు రోడ్డు మార్గంలో భారీగా గుంతలు ఏర్పడ్డాయి, రోడ్డు కోత గురి అయింది రాత్రి వేళలో ప్రయాణం చేసే వాహనదారులు భయపడుతున్నారు. తక్షణమే ప్రమాదాలు జరగకముందే హెచ్చరికలు బోర్డు పెట్టాలని చెబుతున్నారు. రోడ్డు ఇరువైపులా వర్షానికి మట్టి కొట్టుకుపోయి, పెద్ద పెద్ద గుంతలుగా ఏర్పడింది. అధికారులు చొర తీసుకొని త్వరగా మరమ్మతులు చేయాలని వేడుకుంటున్నారు.



## నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

**బిజెపి మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ**



**శాయంపేట, నవంబర్ 1 (జనం సాక్షి) :** భారతీయ జనతా పార్టీ శాయంపేట మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. మండల పరిధిలో ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల పత్తి,మొక్కజొన్న, మరియు వరి పంటలు తీవ్ర నష్టాన్ని చవిచూశాయి. పంటలు నేలమట్టం కావడంతో రైతులు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్నారని, బిజెపి మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించిన ఆయన మాట్లాడుతూ రైతు కష్టానికి విలువ ఇచ్చే ప్రభుత్వం కావాలి, కానీ ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం మాత్రం మాటలకే పరిమితమైపోయింది. వేలాది ఎకరాల్లో పంటలు నాశనం అయినా, ఇప్పటివరకు ఎలాంటి పంట నష్ట నివారణ చర్యలు తీసుకోలేదని ప్రభుత్వం రైతుపై చూపుతున్న నిర్లక్ష్యానికి నిదర్శనం అని తెలిపారు. ప్రతి నష్టపోయిన రైతుకు నష్టపరిహారం తక్షణం ప్రకటించాలి.పంట బీమా పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలి అన్నారు.

# మొంథా తుపాన్ బాధితులకు ఎకరాకు 30వేలు పరిహారం అందించాలి



వరంగల్ ప్రతినిధి, నవంబర్ 1 (జనంసాక్షి): మొంథా తుఫాన్ వల్ల వరంగల్లులో నష్టపోయిన పత్తి మిరప మొక్కజొన్న రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకొని పరిహారమందేలా అధికార యంత్రాంగంతో సర్వే నిర్వహించి ఎకరాకు 30 వేల రూపాయల పరిహారం అందించాలని బిసి రాజ్యాధికార సమితి వరంగల్ జిల్లా అధ్యక్షులు వంగర రవి యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం వరంగల్ జిల్లా లోని దుగ్గొండి మండలంలోని తిమ్మంపేట గ్రామంలో వరి, మొక్కజొన్నపంటలను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో రవి యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రైతాంగం తీవ్రంగా వేలాది ఎకరాల్లో ముంతా తుఫాను వల్ల తీవ్ర నష్టం వాటిల్లినట్లు పేర్కొన్నారు. ఆరుగాలం కష్టించి రైతు ఇంటిల్లిపాది తమ వ్యవసాయం పైనే ఆధారపడి జీవిస్తారని చేతికి వచ్చిన పంట నీటిలో మునగడంతో తీవ్రంగా నష్టం వాటిల్లి ఆందోళన చెందుతున్నారని ఆయన అన్నారు. సందర్భంగా పలువురు రైతులకు అండగా ఉంటామని ప్రభుత్వాం ద్వారా పరిహారం అందించేలా చర్యలు తీసుకుంటామని రైతులకు భరోసా ఇచ్చారు. మరో పక్క రైతును దళారులు తమకు అందిన కాడికి దోచుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈసారి తుఫాను వల్ల తీవ్రమైన నష్టం జరిగిందని , ప్రభుత్వం వెంటనే స్పందించి ఒక ఎకరానికి 30 వేల రూపాయల నష్టపరిహారాన్ని చెల్లించాలని బిసి రాజ్యాధికార సమితి డిమాండ్ చేస్తుంది . వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా పంటలను తీవ్రంగా నష్టపోవడం జరిగింది.సుమారు ఒక ఎకరానికి 30 వేల నుంచి 50 వేల వరకు పెట్టుబడి పెట్టి నష్టపోయారని తెలిపారు. దుగ్గొండి మండలంలోని తిమ్మంపేట గ్రామ రైతు నాగెల్లి భాస్కర్ మొక్కజొన్న పంట, మూడు ఎకరాల తడిసి మొలకెత్తడం జరిగిందని వెల్లడించారు. కూలీలకు కూడా డబ్బులు సరిపోవు సుమారు లక్ష రూపాయల పెట్టుబడి పెట్టడం జరిగిందని ,తీవ్రమైన మనోవేదనలలో రైతులు ఉన్నారని వారి ఆవేదనను ప్రభుత్వం అర్థం చేసుకొని పరిహారం అందేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.భాష బోయిన వేణు నాలుగు ఎకరాల వరి పొలం పూర్తిగా నేల రాలిపోవడం జరిగింది సుమారు లక్ష ఇరవై వేల వరకు పెట్టుబడి పెట్టడం జరిగింది. మరో 20 రోజులు అయితే పంట చేతికి వచ్చేది ఈ రైతుకు దిక్కు ఎవరిని ఆయన ప్రశ్నించారు.మేక రాజు మిర్చి తోట రెండు ఎకరాలు మొత్తం నేల రాలడం జరిగింది సుమారు లక్ష రూపాయల పెట్టుబడి పెట్టడం జరిగింది ఈ మొక్కలు నేలపై తడిసి కుళ్లిపోయి ఉన్నాయన్నారు. పెండ్యాల సాంబయ్య పొలం ఒక ఎకరం పూర్తిగా నేల రాలిపోవడం జరిగిందని, రొట్టె రాజేందర్ పొలం పూర్తిగా నేల రాలిపోవడం జరిగింది.నాంపల్లి రాజు గారి మిర్చి తోట పూర్తిగా దంసమైనది.ప్రభుత్వ నివేదికలు 70 వేల ఎకరాలలో నష్టం జరిగినట్టుగా ఆర్డీవో ఎమ్మెల్యే చెప్పడం జరిగింది కానీ కేవలం ఒక వరి ధాన్యం రైతులు వేలాది ఎకరాల్లో నష్టపోయారని తెలిపారు. అధికార యంత్రాంగం మాత్రం 30,347 గా చెప్పడం జరుగుతుంది పూర్తి స్థాయిలో నివేదికలు అందించి ప్రతి రైతుకు నష్టపరిహారం చెల్లించాలని వరి మొక్కజొన్న మిర్చి పత్తి కూరగాయల సాగు ప్రతి రైతు వేసినటువంటి పంటకు నష్టపరిహారం చెల్లించాలని బిసి రాజ్యాధికార సమితి డిమాండ్ చేస్తుంది . లేనిపక్షంలో రైతులంతా రోడ్డుపైకి వచ్చి ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కొక్కు అశోక్, ముదిరాజ్ జిల్లా యూత్ కన్వీనర్, దుగ్గొండి మండల అధ్యక్షుడు కదారి రాజు యాదవ్, నాగెల్లి భాస్కర్ మేక నరసింహ, మేక రాజు, పోషాల కోటి, పోశాల రాజేందర్ ,పోసాల రాజేందర్, నల్లగొండ రమేష్, కూచన సాంబయ్య బొంత ప్రవీణ్, పాల్గొన్నారు.




## డాక్టర్ టు డైరెక్టర్.. డాక్టర్ రావుల రామకృష్ణ పయనం

- డ్రీమ్- బిగ్ ఆడియో అండ్ వీడియో విడుదల చేసిన పశ్చిమ ఎమ్మెల్యే నాయిని

హనుమకొండ ప్రతినిధి నవంబర్ 1 (జనం సాక్షి) : 'డ్రీం బిగ్ ఆడియో అండ్ వీడియో హన్మకొండ మాజికల్ మూమెంట్స్ ఎన్జీవోస్ కాలనీలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ ఫిజియో థెరపిస్టు నుండి దర్శకుడిగా మారిన డా. ఆర్. రామకృష్ణ పి టీ ఈ సృజనాత్మక ప్రయత్నం, చేయడం సంతోషకరమని అన్నారు. యువతలో కలలు కనే ధైర్యం వాటిని కార్యరూపం దాల్చే ప్రేరణను అందించారు. ఈ సందర్భంగా డా. రామకృష్ణ తల్లిదండ్రులు సాంబయ్య మాణెమ్మ ని పెద్ద హృదయంతో సత్కరించడం జరిగింది. తమ కుమారుడు కొత్త విజయాన్ని సాధించినందుకు వారు ఆయనను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపిస్టు అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ డా. రామకృష్ణ పెరుమాండ్ల, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ డా. రాము వొడితెల, గౌరవ అతిథులుగా విచ్చేసిన డా వంశీకృష్ణ డా. సంపత్ , డా. శివరామకృష్ణ డా. సురేష్ డా. ప్రకాష్ డా. క్రాంతి కుమార్ డా. రాజమోహన్ , సీనియర్ జర్నలిస్ట్ కోల రాజేందర్ గౌడ్, హేమ చందర్ తదితరులు పాల్గొన్నారు.



## విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్

- కుటుంబానికి 10 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి : ఏఐటీయూసీ

ములుగు ప్రతినిధి, నవంబర్ 01(జనంసాక్షి) : దేవగిరి పట్టణం లో ధరావత్ రవీందర్ 42 సంవత్సరాల వయసు కల కార్మికుడు దేవగిరిపట్నం గ్రామ పంచాయతీ లో మల్టీ పర్పస్ వర్కర్ పనిచేస్తూ శనివారం చెత్త సేకరిస్తున్న సమయంలోనే గుండెపోటు రావడంతో అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. అతడికి ఇద్దరు చిన్న పిల్లలు భార్య అతనిపై ఆధారపడి జీవిస్తారు. కనుక ధరావత్ రవీందర్ కి రూపాయలు 10 లక్షల ఎక్స్‌గ్రేషియా పంచాయతీరాజ్ శాఖ నుండి చెల్లించి ఆ కుటుంబంలో ఎవరికైనా ఉద్యోగం చేసే అవకాశం కల్పించాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ కోరారు.

## అందరం కలిసి జీడికల్ ఆలయాన్ని అభివృద్ధి చేసుకుందాం

స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి
రెండు లక్షల విరాళం అందజేసిన ఎమ్మెల్యే



లింగాల గణపురం, నవంబర్ 01 ( జనం సాక్షి ) : జీడికల్ దేవస్థానానికి పూర్వ వైభవం తీసుకువచ్చే విధంగా మనందరం కలిసి ఆలయాన్ని అభివృద్ధి చేసుకుందామని మాజీ ఉపముఖ్యమంత్రి,స్టేషన్ ఘన పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపునిచ్చారు.

లింగాల ఘనపూర్ మండలం జీడికల్ రామచంద్ర స్వా మి ఆలయంలో ఈ నెల 4 నుండి ప్రారంభం కానున్న బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను,ఆలయ ఆవరణలో జరుగు తున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ జీడికల్ రామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పక్కాగా ఏర్పాట్లు చేయాలని వివిధ శాఖల అధికారులకు సూచించారు. సానిటేషన్ నిర్వహణ, త్రాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పా టు ఏర్పాటు చేయాలని అన్నారు. బ్రహ్మోత్సవాలు జరిగినన్నిరోజులు మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాల ని, అత్యవసరమైన మందులతో పాటు అంబులెన్సు కూడా అందుబాటులో ఉండాలని తెలిపారు. అలాగే పోలీస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని ఎప్పటిక ప్పుడు పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఆలయ పరిసరాలలో అసాంఘిక కార్యక్రమాలు, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గట్టి భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. పార్కింగ్ స్థలాల గుర్తింపుతో పాటు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని తెలిపా రు.ఆలయపరిసరాలలో విద్యుత్ సమస్యలు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, బస్టాండ్ వరకు శాశ్వతంగా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని అన్నారు. స్వామి వారి కళ్యాణానికి వచ్చే భక్తులకు ఆలయ ఆవరణలో చలువ పందిళ్ళు వేయాలని ఆల య ఈవోకు సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి రామచంద్రస్వామి బ్రహ్మోత్స వాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## కల్లు గీత కార్మికులకు ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలి

- ఈ నెల 8న జిల్లా కేంద్రంలో జరుగు జిల్లా మహాసభను జయప్రదం చేయండి
- కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పులి నర్సయ్య గౌడ్



ములుగు ప్రతి నిధి - తాడ్వాయి, నవంబర్ 01 (జనంసాక్షి) : కల్లు గీత కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు ఈ నెల 8న జరుగు జిల్లా సదస్సును జయ ప్రదం చేయాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పులి నరసయ్య గౌడ్, కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్ లు గీత కార్మికుల కు పిలుపు నిచ్చారు. తాడ్వాయి మండల కేంద్రం లోని హరిత హోటల్ లో మండల స్థాయి గీత కార్మికుల సమావేశం గడ్డం శ్రీధర్ గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథిగా హాజరైన నర్సయ్య గౌడ్, రవిగౌడ్, శ్రీనివాస్ గౌడ్ లు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలనీ అన్నారు. సమస్య ల పరిష్కారం కోసం ఈనెల 8 న జిల్లా కేంద్రంలో జరుగు జిల్లా సదస్సు కు మండలం లోని అన్ని గ్రామాల నుండి గీత కార్మికులు అధిక సంఖ్యలో హాజరు కావాలని గీత కార్మికులకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో జిల్లా కమిటీ సభ్యులు రంగు సత్యనారాయణ గౌడ్, మొక్క దుర్గయ్య గౌడ్, మొక్క రాజు గౌడ్, ఎరుకలి గోవిందరాజు గౌడ్, పాలకుర్తి మధు గౌడ్, పాలకుర్తి రవి గౌడ్, చౌగాని రఘుబాబు లతో పాటు 50:మంది గీత కార్మికులు పాల్గొన్నారు.

**మండల నూతన కమిటీ ఎన్నిక**

గౌరవ అధ్యక్షులు గా ఎరుకలి గోవిందరాజులు గౌడ్, అధ్యక్షులుగా గండు సదయ్య గౌడ్, ఉపాధ్యక్షులు వర్దం వెంకన్న గౌడ్, ప్రధాన కార్యదర్శి తీర్రి సంపత్ గౌడ్, కార్యదర్శి చెంగల శు భాష్ గౌడ్, కోశాధికారిగా మద్ది నర్సయ్య గౌడ్, సహాయ కార్యదర్శి కక్కెర్ల సాంబయ్య గౌడ్, మండల సోషల్ మీడియా కన్వీనర్ బెల్లం కొండ నరేష్ గౌడ్, కమిటీ సభ్యులు ఎరుకల శ్రీనివాస్ గౌడ్, చౌగాని సాంబయ్య, పాల వీరస్వామి, మొక్క దుర్గయ్య గౌడ్, చౌగాని రఘు తదితరులు పాల్గొన్నారు.

## వర్షానికి ఆగమన రైతన్న

క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్ సత్య శారద



నెక్కొండ, నవంబర్ 1( జనం సాక్షి) : నెక్కొండ మండల కేంద్రంలోని మొందా తుఫాను కారణంగా కురిసిన భారీ వర్షాలకు రెడ్ల వాడ, వెంకటాపూర్ గ్రామాల్లో పర్వతగిరి మండలంలోని ఏనుగల్లు లో నేలకొరిగిన వరి పంట బొప్పాయి పంటలను, దెబ్బతిన్న రహదారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం క్షేత్రస్థాయిలో ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ రైతుల ధైర్య పడుద్దని పెద్ద ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. వరదల వల్ల జరిగిన పంట, ఆస్తి నష్టాల వివరాలను వెంటనే నమోదు చేసి సమర్పించాలని అధికారులకు ఆదేశించారు. నెక్కొండ మండలం వెంకటాపూర్ గ్రామంలో భారీ వర్షాలకు దెబ్బతిన్న రహదారిని కలెక్టర్ పరిశీలించారు. వర్షాల వల్ల వెంకటాపూర్ కాజ్ వే పై నీరు ప్రవహించి ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్న దృష్ట్యా వెంటనే బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. రెడ్లవాడ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి అందిస్తున్న సేవలను సేవలపై ఆరా తీశారు. ఇప్పటివరకు గ్రామంలో చేసిన ఫీవర్ సర్వే పై వైద్యాధికారులు అడిగి తెలుసుకున్నారు. వర్షాల తర్వాత సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, జిల్లా హార్టికల్చర్ అధికారి శ్రీనివాసరావు, జిల్లా రోడ్ల భవనాల అధికారి రాజేందర్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు దామోదర్ రెడ్డి, తహసీల్దార్ రాజ్ కుమార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.